ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

6.6.2025
శుక్రవారం Friday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 9

పేజీలు : 8
Pages : 8

వెల రూ. 2.00

Published from : Siddipet
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ,
మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తి, అనుభవం
ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్
చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789




## ప్రధాని ఇంట సిందూరం

తన నివాసంలో మొక్కను నాటిన మోదీ

25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

04

## సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక

సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

04

వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ



### తొక్కిసలాట ఘటనపై
## సుమోటో కేసు




- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబీ జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ

**బెంగళూరు :** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు.

మిగతా స్పోర్ట్స్ పేజీలో

### బాధిత కుటుంబాలకు
## ఆర్సీబీ సంతాపం

- రూ.5 లక్షల నష్ట పరిహారం ప్రకటన

- 8 పేజీలో




### స్థానిక ఎన్నికలకు
# కేబినెట్ ఆమోదం

### నెలాఖరులోగా లేదా జూలైలో ఎన్నికల నిర్వహణ

- ఉద్యోగుల డీఏ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు
- ముగిసిన కేబినెట్ సమావేశం

**హైదరాబాద్, జూన్ 5:** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైలో ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం చర్చించారు. ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో

మిగతా 2 లో



## పారేయకండి.. ఊయలలో వేయండి

చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటాం

త్వరలోనే బాలికా రక్షక టీం

మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క

02



02

- 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- 12మంది అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

పెద్ద ధన్వాడలో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మందిని రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారు.

## తెలంగాణ సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

- రాజేంద్రనగర్ ఠాణాలో యువకుడి మృతిపై స్పందన

02



## నేల రాలిన మరో 'ఎర్రమందారం'!

కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ ఎన్‌కౌంటర్

బీజాపూర్ జాతీయ పార్క్ వద్ద ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ హతం

40 ఏళ్ల అజ్ఞాతవాసానికి ఇక తెర

02

ఈ నెలలో కోల్పోయిన ఇంకో మూల స్థంభం







### మంత్రి సురేఖకు
## అస్వస్థత


03

- కేబినెట్ భేటీకి వెళ్తుండగా ఘటన

### ఎమ్మెల్యే మాగంటికి
## సీరియస్

వివరాలు 3లో..

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ



- నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- 9న హరీష్‌రావు, 11న కెసిఆర్ విచారణకు..


**హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది.

వివరాలు 3లో..

## బ్యాగులో మహిళ మృతదేహం

- నేపాల్ యువతిగా గుర్తింపు.. హంతకుడూ నేపాలీయుడే

03



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...





# ప్రకృతిని కాపాడుకుంటేనే..

**అదే మనలను కాపాడుతుంది • సీఎం రేవంత్ రెడ్డి పిలుపు**

**హైదరాబాద్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

# తెలంగాణ సర్కార్‌కు ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

**డీజీపీకి కూడా .. • రాజేంద్రనగర్ ఠాణాలో యువకుడి మృతిపై స్పందన**

**న్యూఢిల్లీ, జూన్ 5:** పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.


# వియత్నాంలో ప్రమాదం

**తెలంగాణ మెడికో దుర్మరణం**

**బైక్ పై వేగంగా వెళ్తూ గోడను ఢీకొట్టిన యువకుడు**

**ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో విషాదం**

**విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**



**ఆదిలాబాద్, జూన్ 5:** వియత్నాంలోని కాన్ థో నగరంలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతిచెందాడు. మృతుడిని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అర్షిద్ అశ్రిత్‌గా అక్కడి అధికారులు గుర్తించారు. అర్షిద్ అక్కడ ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో అర్షిద్ నడిపిన బైకు వేగంగా రావడంతో అది అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో అతనితోపాటు ఉన్న అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ వేగంగా వెళుతుందని, అదుపుతప్పి నేరుగా గోడను ఢీకొనడంతో ఇద్దరూ పైకి ఎగిరిపడిన దృశ్యాలు దగ్గరలోని సిసిటివీ కెమెరాలో రికార్డయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోలో మొదట ఓ ప్రశాంతంగా ఉన్న వీధి కనిపిస్తుంది. అలా ఉన్న సమయంలో రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ బైకు గోడను చాలా గట్టిగా గుద్దుతుంది. ఢీకొట్టే వేగం ఎంతగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఢీ కొట్టిన తర్వాత ఇద్దరూ గాల్లోకి ఎగిరిపోతూ కనిపించారు. ఇకపోతే మృతి చెందిన అర్షిద్ తల్లిదండ్రులు అర్జున్, ప్రతిమలు ఆసిఫాబాద్‌లో బట్టల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు స్పందించారు. మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబానికి సంతాపం తెలియజేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించే పక్రియ వేగంగా జరగాలంటూ విజ్ఞప్తి చేశారు.

# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం



మొదటి పేజీ తరువాయి

మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

**నేడు యాదాద్రికి సిఎం రేవంత్**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు.

# ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

**57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు**

**12మంది అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**

**జోగులాంబ గద్వాల, జూన్ 5:** గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ సమీపంలో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు-యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57మందిపై కేసు నమోదు చేయగా, 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు. రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

# పారేయకండి.. ఊయలలో వేయండి

- చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం
- త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటాం
- త్వరలోనే బాలికా రక్షక టీం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 5:** త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ల పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధోమధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో



పిల్లల అడ్మిషన్లను, హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు.ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామ న్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టు కుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని సీతక్క వెల్లడించారు.

# నేల రాలిన మరో 'ఎర్రమందారం'!

- కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ ఎన్‌కౌంటర్
- బీజాపూర్ జాతీయ పార్క్ వద్ద ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు-శాంతి చర్చలలో పాల్గొన్న సుధాకర్ హతం
- 40 ఏళ్ల అజ్ఞాతవాసానికి ఇక తెర
- ఈ నెలలో కోల్పోయిన ఇంకో మూల స్థంభం

**నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సింహాచలం అలియాస్ సుధాకర్(65) మృతి చెందారు. 2004లో వైఎస్ ప్రభుత్వంతో జరిగిన శాంతిచర్చల్లో సుధాకర్ పాల్గొన్నారు. మావోయిస్టు కీలక నేత హిడ్మా లక్ష్యంగా కేంద్ర బలగాలు బీజాపూర్ అడవులను జల్లెడపడుతున్నాయి. బలగాల సెర్చ్ ఆపరేషన్ లో సుధాకర్ చిక్కినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

**40 ఏళ్లుగా.. అజ్ఞాతంలోనే..**

సుధాకర్ స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. ఆయన తలపై రూ.కోటి రివార్డ్ ఉంది.సుధాకర్ పూర్తి పేరు 'తెంటు. లక్ష్మీనరసింహాచలం'.40 ఏళ్లుగా ఆయన అజ్ఞాతంలో ఉంటూ సింహాచలం, గౌతం లనే మారు పేర్లతో ఉద్యమంలో కొనసాగారు.

**మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ.!**

మావోయిస్టు పార్టీకి మరో కోలుకోలేని దెబ్బ తగిలింది.



ఆ పార్టీ అగ్రనేత, కేంద్రకమిటీ సభ్యులు సుధాకర్ అలియాస్ సింహాచలం గౌతమ్ గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెల రోజులలోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తెంటు సింహాచలం మృతి చెందాడు.అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి , బాలకృష్ణ రామరాజు, సోమన్న అని మారికొన్ని పేర్లు కూడా ఉన్నాయని సమాచారం.

**2004 నాటి చర్చలు ప్రతినిధి**

2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు.రామకృష్ణ..గణేష్‌తో పాటు సుధాకర్ కీలకపాత్ర పోషించారు. చర్చలు అర్థాంతరంగా ఆగిపోవడంతో సుధాకర్ తిరిగి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత 'ఆపరేషన్ కగార్' బలగాలు చేపట్టిన జల్లెడలో చిక్కుకుని సుధాకర్ అసువులు బాసారు.

**ఇంద్రావతి రిజర్వ్ ఫారెస్ట్‌లో...**

ఇంద్రావతి టైగర్ రిజర్వ్ మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందడంతో బీజాపూర్ జిల్లాకు చెందిన డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఎన్‌డిఎఫ్, కోబ్రా దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్భంధించి తనిఖీలు మొదలుపెట్టాయి.ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున కేంద్ర దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగారు. బీజాపూర్ ఎస్‌పి డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించారు.

**అడవిలో.. అణువణువునా గాలింపులు**

సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటనను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. బీజాపూర్ నేషనల్ పార్క్ ప్రాంతంలో కొనసాగుతున్న నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ లో భద్రతా బలగాలు ఇంకా ఏదో పెద్ద విజయం సాధించే అవకాశం ఉందని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి.

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

### నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల

### 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు..



**హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

# మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

### మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం

### తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు



**హైదరాబాద్, జూన్ 5:** మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు. ఆస్పత్రిలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాలాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని సజ్జనార్ అభినందించారు.

# సౌతాఫ్రికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ యువకుడు దుర్మరణం



**హైదరాబాద్, జూన్ 5:** సౌతాఫ్రికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మారుతీనగర్‌కు చెందిన లిఖిత్ గౌడ్ అనే యువకుడు సౌతాఫ్రికా వెళ్లాడు. అయితే అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో లిఖిత్‌గౌడ్ మృతి చెందాడు. వివరాల్లోక వెళితే.. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతో బాలాపూర్ మండలం మీర్‌పేట్ కార్పొరేషన్ లోని మారుతీ నగర్‌కు చెందిన దుర్గాపతి ప్రమోద్‌గౌడ్ కుమారుడు లిఖిత్‌గౌడ్(27) ఏడాదిన్నర క్రితం సౌతాఫ్రికాలోని బొత్స్వానాలోని స్ప్రాట్ డ్రిల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉద్యోగంలో చేరాడు. అక్కడ తన మిత్రులతో కలిసి ఉంటున్నాడు. గత నెల 30న కంపెనీ పని నిమిత్తం సిబ్బందితో కలిసి కారులో వెళ్తుండగా వేగంగా దూసుకువచ్చిన భారీ వాహనం వారి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లిఖిత్ గౌడ్ అక్కడికక్కడే దుర్మరణం పాలయినట్టు- కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం విషయం తెలియగానే లిఖిత్ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చెట్టంత కొడుకు ఇక లేడనే విషయాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. కాగా లిఖిత్ మృతదేహానికి పోస్టుమార్టం కార్యక్రమాలు పూర్తి చేసి మీర్‌పేట్‌కు పంపించడానికి అక్కడి భారత హైకమిషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు

# ఇంటి నిర్మాణం కోసం లంచం డిమాండ్

### ఎసిబికి దొరికి పోయిన ఆర్ఐ



**నిర్మల్, జూన్ 5:** కొత్త ఇంటి నిర్మాణం కోసం అసెస్మెంట్ నెంబర్ కేటాయించడానికి సంబంధిత ఇంటి యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ ఎసిబికి దొరికిపోయాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబులు ఇంటి నిర్మాణం కోసం యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వారిద్దరిని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. డిఎస్పి విజయ్‌కు మార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అడగడం నేరమని అన్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని శుక్రవారం కరీంనగర్ కోర్టు హాజరుపరిస్తామని పేర్కొన్నారు.

# బ్యాగులో మహిళ మృతదేహం



### కేసును ఛేదించిన పోలీసులు

### నేపాల్ యువతిగా గుర్తింపు..

### హంతకుడూ నేపాలీయుడే

**హైదరాబాద్,జూన్ 5 :** హైదరాబాద్ నగర శివారులోని బాచుపల్లిలో ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు.. మృతదేహాన్ని నేపాల్‌కు చెందిన యువతిగా గుర్తించారు. నేపాల్‌కు చెందిన విజయ్ అనే వ్యక్తి మే 23న యువతిని హత్య చేసి మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో పెట్టి బాచుపల్లి-మియాపూర్ రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో పడేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేపీహెచ్‌బీలో నిందితుడు సూట్ కేస్ కొనుగోలు చేసినట్టు- పోలీసులు ఆధారాలు సేకరించారు. బుధవారం ఉదయం ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కలకలం రేపింది. ఇక్కడ రెండు రోజులుగా దుర్వాసన వస్తుండటాన్ని వాహనదారులు గుర్తించారు. బుధవారం సమస్య మరింత పెరగడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి పెద్ద ట్రావెల్ బ్యాగును తెరిచి చూడగా 25-35 ఏళ్ల మధ్య వయసున్న మహిళ మృతదేహం కనిపించింది. మెడలో మంచానికి ఉపయోగించే నవారు ఉండటాన్ని గమనించి ఆమెను హత్య చేసి ఉంటారని, ఎక్కడో వేరే ప్రదేశంలో హతమార్చి ఇక్కడికి తీసుకొచ్చి పడేసి ఉంటారని భావించారు. ఒంటిపై ఎరుపు రంగు పంజాబీ దుస్తులు, చేతికి మట్టి గాజులు ఉన్నాయి. మృతదేహం తీరును బట్టి వారం నుంచి పది రోజుల క్రితం చనిపోయినట్లు- నిర్ధారించారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించడంతో పోలీసులు నాలుగు బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు.

# మంత్రి కొండా సురేఖకు అస్వస్థత

### కేబినేట్ భేటీకి వెళుతుండగా ఘటన



**హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

### హుటాహుటిని ఎఐజి ఆస్పత్రికి తరలింపు

### ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



**హైదరాబాద్, జూన్ 5:** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# సౌదీలో గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

### కేటీఆర్ చొరవతో సొంతూరుకు మృతదేహం రాక



**హైదరాబాద్, జూన్ 5:** బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్ళారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు- రావడంతో అక్కడే చనిపోయారు. సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విస్లావత్ బాబ్యను కడసారైనా చూసుకోలేమంటూ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలియజేశారు. భారత విదేశాంగ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పక్రియను పూర్తి చేసేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని దౌత్యకార్యలయానికి అందించారు. ఇంతేకాదు తాను విదేశీ పర్యటనలో ఉన్నా కూడా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. కేటీఆర్ చొరవతో విస్లావత్ బాబ్య మృతదేహం రాత్రి స్వగ్రామానికి చేరడంతో గురువారం కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చివరి చూపు నోచుకుంటామో లేదో అని ఆందోళన ఉన్న తమకు అండగా నిలిచిన కేటీఆర్, అంజయ్య యాదవ్‌లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


# అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

రామ దర్బార్ విగ్రహాలకు వేదోక్తంగా ప్రాణప్రతిష్ఠ



**అయోధ్య, జూన్ 5 :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో గురువారం మరో అద్భుతం చోటుచేసుకుంది. అంగరంగ వైభవంగా రామమందిర మొదటి అంతస్థులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. వేద మంత్రోచ్ఛారణ, హవనంతో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి సముదాయంలో రాజారామ్, ఇతర దేవతలను ప్రతిష్టించారు. గతేడాది జనవరిలో జరిగిన మొదటి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత జరిగిన రెండవ కార్యక్రమం ఇది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక జూన్ 3న ప్రారంభమైంది. జూన్ 5న ముగింపు వేడుకతో ముగుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆంజనేయ సేవా ట్రస్ట్ నిర్వహించింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రామ దర్బార్ విగ్రహాలకు (రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు) ప్రాణ ప్రతిష్ఠతో పాటు మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ ఆచారాన్ని చందౌలి జిల్లాకు చెందిన ప్రసిద్ధ పండిట్ జైప్రకాష్ నేతృత్వంలో 101 మంది వేద ఆచార్యులు నిర్వహించారు.

## సంపాదకీయం



# పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణవ-ఎవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్, గుజరాత్, అసోం, కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్లు అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.



# ప్రధాని ఇంట సిందూరం

## తన నివాసంలో మొక్కను నాటిన మోదీ

**ఢిల్లీ, జూన్5:** పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సిందూర్ మొక్కను నాటారు. స్వయంగా మట్టి తీసి మోదీ ఈ మొక్కను నాటి దానికి నీళ్లు పోశారు. అనంతరం దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'ఏక్ పేడ్.. మాకే నామ్' అంటూ తన పోస్ట్‌కు మోదీ క్యాప్షన్ పెట్టారు. రెండో దశ కార్యక్రమంలో భాగంగా 10 వేల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇక ఈ మొక్కను ప్రధాని గుజరాత్ పర్యటనలో ఉన్న సమయంలో 1971 ఇండో పాకిస్థాన్ యుద్ధంలో పోరాడిన మహిళలు బహూకరించారు. ఆ మొక్కను తన నివాసంలోనే నాటుతానని ప్రధాని వారికి మాట ఇవ్వగా, గురువారం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇక ఈ వార్త వైరల్ అవ్వడంతో సిందూర్ మొక్క పత్యేకత ఏంటి అని నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. సాధారణంగా ఈ మొక్క ద్వారా వచ్చే నారింజ రంగును గిరిజనులు సౌందర్య సాధనంగా ఉపయోగిస్తారు. దీనితోనే భారతీయ మహిళలు నుదిటిన పెట్టుకునే సిందూర్ తయారు చేస్తారు. అంతే కాకుండా భారతీ య ఆయుర్వేదంలోనూ దీనిని ఉపయోగిస్తారు. తలనొప్పి, కఫం, అధిక జ్వరం, గోనేరియా, రక్త వ్యాధులను నివారించడానికి దీనిని ఉపయోగిస్తారు.

## 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# నెల్లూరులో నలుగురికి కరోనా లక్షణాలు

**నెల్లూరు, జూన్ 5:** నెల్లూరులో కరోనా కలకలం సృష్టిస్తోంది. నలుగురికి కరోనా లక్షణాలు ఉన్నట్లు- జీజీహెచ్ సిబ్బంది గుర్తించారు. అనుమానితుల నమూనాలను వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కి పంపినట్లు- వైద్యాధికారులు తెలిపారు. దీంతో చుట్టుపక్కల జనాలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా అనంతపురం జిల్లాలో కరోనా కేసు నమోదయ్యింది. జిల్లాలో ఇది తొలి కేసు. అనంతపురంలోని పాతూరుకు చెందిన ఓ మహిళకు జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరగా.. అనుమానంతో కరోనా -టె-స్ట్ నిర్వహించారు. డాక్టర్లు అనుమానించినట్లే ఆమెకు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. హోం ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు మహిళ చెప్పినట్లు- తెలుస్తోంది. ఇక జిల్లాలో కొవిడ్ కేసు నమోదు అవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు. మరోవైపు.. దేశంలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది.. రోజరోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4 వేల 866 యాక్టివ్ కేసులు ఉన్నట్లు సమాచారం. గత 24 గంటల్లో ఒక వెయ్యి 238 కొత్త కేసులు నమోదైనట్లు- వెల్లడించింది ఆరోగ్య శాఖ. ఇదిలా ఉండగా ఏపీలో కూడా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి.

# సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక

## సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

## వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ




**న్యూఢిల్లీ, జూన్ 5:** మనదేశంలో సామాన్యుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఆందళన వ్యక్తం చేశారు. ఆర్సీబీ విజయోత్సవాల వేళ సంభవించిన తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. గతంలో జరిగిన పలు తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ.. సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. దిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. కుంభమేళాలో తొక్కిసలాట.. బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్లకొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలు అమూల్యమైనవి కావా? అంత విలువ లేదా? వారి ప్రాణం విలువ కప్ చాయ్ కంటే చౌకగా మారింది. ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగానే ఉంటోంది. ఏమీ మారట్లేదని గోయెంకా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట చర్చకు దారితీసింది. దీనిపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన. నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి. అయితే, అంతకంటే ముందు సామాన్యులు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు రాసుకొచ్చారు. సామాన్యుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మరికొందరు అభిప్రాయపడ్డారు. బెంగళూరు తొక్కిసలాటలో మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు పో-టె-త్తారు. అంచనాకు మించి జనం రావడంతో వారిని నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. అదే సమయంలో వర్షం కురవడంతో తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.

# ఫీజులుకట్టనందుకు ఇంత దాష్టీకమా

## స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా

## ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు



**న్యూఢిల్లీ, జూన్ 5 :** ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టు గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్ధులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
శుక్రవారం 6 జూన్ 2025 హైదరాబాద్


# మామునూరు ఎయిర్పోర్ట్ పై ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ సమావేశం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం మామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు భూసేకరణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన డిస్ట్రిక్ లెవెల్ ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెగోషియేషన్ కమిటీ సమావేశంలో ఎయిర్పోర్ట్ నిర్మాణంలో గాడిపల్లి ప్రాంతంలో వ్యవసాయేతర భూమి కోల్పోయిన భూముల పరిహారం చెల్లింపు పై భూ యజమానులతో చర్చించడం జరిగింది. గురువారం వ్యవసాయేతర భూములు కోల్పోయిన భూ యజమానులకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, 61134.5 చదరపు గజాల మేర భూములు, ప్లాట్లు కోల్పోతున్న 50 మంది యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర చదరపు గజానికి రూ.4887 గా కలెక్టర్ అధ్యక్షతన డిస్టిక్ లెవెల్ ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ నిర్ణయించింది. కాగా, మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటులో 220 ఎకరాల వ్యవసాయ భూ సేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 309 మంది రైతులతో నేగోసియేషన్ కమిటీ కాన్సెంట్ అవార్డుగా ఎకరానికి కోటి 20 లక్షల రూపాయలు బుధవారం నిర్ణయించిన విషయం విదితమే. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు తర్వాత రెండో రాజధానిగా వరంగల్ ను అభివృద్ధి చేయుటలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విమానాశ్రయ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూ యజమానులు అంగీకరించి సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్, సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాహసిల్దార్ నాగేశ్వర్, ల్యాండ్ ఏక్విజెషన్స్ సూపర్డెంట్ శ్రీకాంత్, ఈఈ ఇరిగేషన్ శంకర్, ఆర్ అండ్ బి డిఇ దేవిక చౌహన్ ల్యాండ్ ఎక్విజేషన్ డిటి త్రినాద్ రెడ్డి, గాడిపెల్లి భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# విశాలమైన గోషాల నిర్మాణం చేపడుతాం

- మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం
- రాజన్న ఆలయం,కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కొక్కుల వంశీ ) :** రాజన్న కోడె మొక్కు భక్తుల విశ్వాసానికి నమ్మకానికి ప్రతీక అని,రాజన్న ఆలయం,కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలని,భవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలను ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ సందర్శించినారు. గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇటీవల కొన్ని కోడెలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం అని, ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మరణల విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగిందని అన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారని అన్నారు. 16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారని,వైద్యాధికారులు ఇచ్చిన సూచనల సలహాలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. కోడెల మృతి చాలా కలిచి వేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇప్పటికే ఇంచుమించు 18 నుండి 20 కోడెలు అనారోగ్యం భారీ నుండి కుదుటపడి, ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని, చిన్న కోడెలను సమర్పించడంతో కొద్ది ఇబ్బంది అవుతుందని,అధికారులు తెలిపారని అన్నారు.సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతమని,ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ని మొయినాబాద్ లో నిర్మించే గోశాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోశాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని అన్నారు. కోడెలను రైతులకు అందజేయడం జరుగుతోందని, మొదటి దశలో సుమారు 1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడతామని, గోశాలలో జరిగే వాటిపై భక్తులు, ఇతరులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని అన్నారు. భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపీ స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడెలకు వ్యాపించినట్లు అధికారులు తెలిపారని, భక్తులు సమర్పించే నూతన కోడెలను పది రోజుల పాటు క్వారంటెన్ లో పెట్టే తరవాత మిగితా వాటితో కలిపేల చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజన్న భక్తులకు శీఘ్రదర్శనం కలిగించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలని,మీరు ఏమైనా సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతామని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇక్కడ ఆలయ ఈఓ వినోద్, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోసా కౌన్సెలింగ్ పై వరంగల్ నిట్ లో అవగాహన సదస్సు

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జోసా కౌన్సెలింగ్ కు హాజరయ్యే విద్యార్థులకు, తల్లి దండ్రులకు వరంగల్ నిట్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జూన్ 9 న జోసా అభ్యర్థుల కోసం ఓపెన్ హౌస్ ను నిర్వహించనున్నట్లు నిట్ అధికారులు తెలిపారు. జాయింట్ సీట్ అలోకేషన్ అథారిటీ (జోసా) ద్వారా ప్రవేశాన్ని కోరుతున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ వారు జూన్ 9, 2025 (ఆదివారం) న అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ లో ఓపెన్ హౌస్ ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యావేత్తలు మరియు ప్రస్తుత విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషణ, శాఖల ఎంపిక, సీటు కేటాయింపు, క్యాంపస్ సౌకర్యాలపై సందేహాను నివృత్తి చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని నిట్ వరంగల్ అధికారిక




యూట్యూబ్ ఛానల్ లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. హాజరు కావలేని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆన్లైన్‌లో వీక్షించవచ్చు. నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డీన్లు, విభాగాధిపతులు మరియు విద్యార్థుల ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రసంగించి, జోసా కౌన్సిలింగ్ ప్రక్రియలో అభ్యర్థులకు మార్గనిర్దేశం చేయనున్నారు.

# మెడికవర్ హాస్పిటల్ లో పర్యావరణ దినోత్సవ వేడుకలు

- పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి
- హాస్పిటల్ సెంటర్ హెడ్ నవ్రుత




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో వైద్యులు, మరియు ఉద్యోగులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సెంటర్ హెడ్ నవ్రుత మాట్లాడుతూ "పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్య కరమైన సమాజానికి పచ్చదనం ఎంతో అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటి దానిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించవచ్చు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్, డాక్టర్ షఫీ, డాక్టర్ కార్తిక్ రెడ్డి, డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ దీపక్, డాక్టర్ గిరిష్, డాక్టర్ అముతుల్ హఫ్సా, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రదీప్ విట్ట, డాక్టర్ శ్రీజన్, డాక్టర్ ప్రసన్న మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎవరెస్ట్ అధిరోదించిన పోలికల త్రిగుణేశ్వరి

**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా మండలం లో శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పోలికల రాజు ‌ఉ రేవతి కుమార్తె త్రిగుణేశ్వరి నేపాల్ లో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించింది. హైదరాబాద్ తూప్రాన్ పేట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుంచి విద్యార్థులు బృందంతో కలిసి ఈ ఘనత సాధించింది. భవిష్యత్తులో ఇంకా ఎన్నో శిఖరాలని అధిరోహించాలని. గ్రామస్తులు ఆకాంక్షించారు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు..

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, కొడిమ్యాల:** కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు కట్ల చిరంజీవి. కల్లేపల్లి మోహన్. అక్కనపెల్లి సురేష్. ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల యువకులు కేక్ కట్ చేసి సత్యమన్న జిందాబాద్ అంటూ నినాదాలు ఇస్తూ. అతనొక భరోసా. అతను ఒక నమ్మకం. అతనొక విశ్వాసం. అతను ఒక గుండె ధైర్యం. అని మంచి ప్రశంసలు వ్యక్తం చేస్తూ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో హరిజనవాడ పాఠశాలలో గురువారం టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ హిమబిందు ఆధ్వర్యంలో టిబి,హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో 24మందికి తెమడ పరీక్షలు, 27మందికి హెచ్ఐ టెస్టు చేయడం జరిగినది ఇందులో ఇద్దరికి ఎక్సరే తీయడం జరిగిందని డా. హిమబిందు తెలిపారు. టెస్ట్ రిపోర్ట్స్ రావలసి ఉందని, టీబీ ముక్తు భారత్ అభియాన్ గురించి ఆయుష్మాన్ భారత్ 2 కి టిబి ల్యాబ్ రిపోర్టర్ అచ్యుత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమ బిందు, ఏఎన్ఎం సులోచన, విజయ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సంతోష్ మోసిన్, టిబి ల్యాబ్ రిపోర్టర్ అచ్యుతరావు ఇంద్రారెడ్డి ఆశాలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
6 హైదరాబాద్ శుక్రవారం 6 జూన్ 2025



## అసలు బలి ఇవ్వాల్సినవి ఏమిటి?

ధర్మంలో ప్రార్ధన, ఉపవాసం, జంతు బలి ఇవ్వటం వగైరా క్రతువులు ఏదో పుణ్యం కోసం యాంత్రికంగా చేసుకుపోవటానికి నిర్ధేశించినవి కావు. కానీ, వాటి నిర్వర్తించటం ద్వారా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి.. మంచిపనులు చేసే ప్రవృత్తిని జనింపజేయటమే.! ధర్మంలో సదాచారణ "గమ్యం" అయితే క్రతువులన్నీ "గమనాలు" అవుతాయి అంటే గమ్యాన్ని చేర్చే సాధనాలన్న మాట. దైవమార్గంలో ఒక వ్యక్తి చేసే ఆరాధనలైనా, బలిదానాలైనా స్వీకరించబడాలంటే.. ముందు అతని సదాచారణ బాగుండాలి. అదే లేనప్పుడు ఎన్ని ఆరాధనలు చేసినా ఎన్ని బలిదానాలిచ్చినా.. మరెన్ని క్రతువులు నిర్వర్తించినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. ఇక బక్రీద్ రోజున దైవ మార్గంలో ఒక వ్యక్తి జంతు 'బలి దానం' ఇవ్వటం అన్న క్రతువుతో "ఖుర్బానీ (త్యాగం)" అన్న ప్రక్రియ పూర్తి అయిపోదు. నిజానికి ఒక వ్యక్తి చెయ్యవలసిన "ఖుర్బానీలు (త్యాగాలు)" ఏమిటన్నది.. ఖురాన్‌లో ఇలా చెప్పబడింది. "మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (దైవ మార్గంలో) ఖర్చుపెట్టనంత వరకూ మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు" - 3:92

- ముస్లింలు జరుపుకునే రెండో పెద్ద పండుగ
- రంజాన్ పండుగైన తర్వాత 70 రోజులకు బక్రీద్ వస్తుంది
- బక్రీద్ రైతుల పండుగ కూడా..
- దేశానికి రూ.4.లక్షల కోట్ల ఆదాయం

# 'బక్రీద్'

## ఒక 'త్యాగాల పండుగ

**త్యాగాల పండుగ**

"త్యాగాల పండుగ" ఈ పదం వినటానికి, చదవటానికి చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది.! ఎందుకంటే "పండుగ" అంటే ఇంటిల్లిపాదీ కొత్త బట్టలు, రుచికరమైన ఆహారాలు వండుకు తింటూ సంతోషంగా గడపటం అన్నదే అందరికీ తెలిసింది.కానీ..ఇస్లాం దీనికి పూర్తి భిన్నంగా.. ఇంటిల్లిపాదీ జరుపుకునే పండుగలో అగత్యపరులు, అవసరార్థులు, బీదలను,దగ్గరి బంధువులను, ఇరుగు-పొరుగువారిని కూడా సంతోషంలో భాగస్వాములుగా చేసుకుని, వారికి మీకు కలిగి ఉన్నంతలో దానమిచ్చి, మీరు తినే దానిలో వారిని కూడా భాగస్వాములుగా చేసుకుని పండుగ చేసుకోవలసిందిగా ఆజ్ఞాపిస్తుంది.అందుకే ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటానికి ఒక పండుగను "దానాల పండుగ అని.. మరొక పండుగను "త్యాగాల పండుగ" అని నిర్దేశించటం జరిగింది.

'బక్రీద్' అంటే ముస్లిములు మేకలనూ, గొర్రెలనూ, అవులనూ బలిచ్చి బిర్యానీలు వండుకు తినే పండుగన్నది చాలా మంది ముస్లిమేతరుల భావన.! నిజానికి 'బక్రీద్' పండుగ అసలు పేరు 'ఈదుల్ - అద్ హా' అంటే %-% "త్యాగాల పండుగ అని.! దీనికి రెండు నెలల ముందు (70 రోజులు ) వచ్చే మరొక పండుగ "రంజాన్" దీని అసలు పేరు "ఈదుల్ - ఫిత్ర్" అంటే- "దానాల పండుగ". ఈ విధంగా ఇస్లాం నిర్దేశించే రెండు పండుగల్లో మొదటిది- "దానాలు" విస్తృతంగా చేస్తూ నిర్వహించుకునే పండుగ రమజాన్ అయితే... రెండవది "త్యాగం" చేస్తూ నిర్వహించుకునే మరొక పండుగ బక్రీద్.!! ఈ రెండు పండుగలు తప్ప ముస్లిం సమాజంలో కొందరు జరుపుకునే పండుగలకు ఇస్లాంతో ఏమాత్రం సంబంధం లేదన్న విషయాన్ని గమనించాలీ.!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

## ఖుర్బానీ

- అమితంగా ప్రేమించే వాటిని త్యాగం చెయ్యటం? అంటే మనిషి.
- అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి.
- అమితంగా ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.
- అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.
- ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.
- ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా-ధ్వేషాలను బలి ఇవ్వాలి.
- వదులుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి.
- చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలి.

కాబట్టి బక్రీద్ రోజు జంతు బలి ఇవ్వటం అన్నది ఒక కేవలం ప్రవక్త ఇబ్రహీం (అలై) బలికి ఒక 'గుర్తు' గా నిర్వర్తించే క్రతువు అయినప్పటికీ.. దైవ మార్గంలో అమితంగా ప్రేమించే వాటిని అంటే- మనిషి అమితంగా ప్రేమించే ధనాన్ని, ఆహార పదార్థాలను, వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.. దానితో పాటు ఈర్ష్యా-ధ్వేషాలను, బలహీనతలను, చెడు కోరికలను బలివ్వాలి. ఈ రకమైన త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటం అన్న ప్రక్రియకు సార్థకత చేకూరుతుంది.

ఒకవేళ నేడు ముస్లిం సమాజంలో బక్రీద్ ను పురస్కరించుకుని ఎందరో ఎన్నెన్నో బలిదానాలు ఇస్తున్నప్పటికీ.. ఖురాన్ ఆశిస్తున్నంత స్థాయి వ్యక్తిత్వ నిర్మాణం చాలా మందిలో అభివృద్ధి చెందటం లేదంటే.. అర్థం చేసుకోవలసింది చాలా మంది బలి (ఖుర్బానీ) అన్న క్రతువును ఏదో పుణ్యం కొద్దీ సెంటిమెంటుగా నిర్వర్తిస్తున్నారే తప్ప ఆ జంతు బలితో పాటు అసలు బలి ఇవ్వవలసిన వాటిని బలివ్వటం లేదనే అర్థం.



## ఏమిటీ త్యాగాల పండుగ.?

సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తుగా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, ఆవు లేక ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం పై జంతువులలో వేటినో ఒక దానిని బలిచ్చి ఎవరికి వారు వండుకు తినటానికి కాదు. అసలు కారణం..ఆ బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశంతో మాత్రమే.! ఈ విధంగా సమాజంలో బీదలు, బంధువులు, ఇరుగుపొరుగు వారికీ జంతువును బలి ఇచ్చిన జంతు మాంసం నుండి మూడొంతుల్లో రెండొంతులు ఇవ్వటం అన్న ప్రక్రియ ద్వారా ఒక వ్యక్తిలో త్యాగనిరతిని, దాన గుణాన్ని పెంపొందించటం అని దానర్థం.వాస్తవానికి ఈ బక్రీద్ పండుగను నిర్దేశించటం వెనుక ఉన్న అసలు మౌలిక లక్ష్యం.



## బక్రీ ఈద్ ముఖ్య ఆర్థిక ప్రయోజనాలు:


**వ్యాపారం - రూ. 4 లక్షల కోట్లు.**
**ఉచిత పోషక ఆహారం - 40 కోట్ల మందికి.**
**ఉపాధి - 20 లక్షల మందికి.**

ఇవి కనీసపు అతి తక్కువ అంచనాలు, వాస్తవాలు పైన పేర్కొన్న దాని కంటే రెండింతలు దగ్గరగా ఉండవచ్చు. గ్రామీణ భారతదేశంలో గొర్రెల పెంపకం అత్యంత ఉపాధిని పెంచడానికి జీవోఐ ద్వారా దాని వ్యాపారాన్ని ప్రోత్సహించాలి. ఈద్ ఉల్ అజాహ్ (బక్రీద్ పండుగ) తర్వాత కనీసం రైతులు ఆత్మహత్యల గురించి ఆలోచించరు.! వారు తమ ఉత్తులను సరైన విధంగా విక్రయం చేస్తే ఏడాది పొడవునా హాయిగా జీవించగలరు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన మన భారతీయ రైతులతో దయచేసి దీన్ని భాగస్వామ్యం చేస్తే ప్రయోజనాలు కూడా ఉన్నాయి. 'త్యాగాల పండుగ (బక్రీద్) వెనుక 'దేశ ఆదాయం-దేశ సంస్కృతి కూడా దాగి ఉందని చెప్పకతప్పదు.!!



## బక్రీద్ రైతుల పండుగ కూడా..

గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరప్ప. ఆ పండుగ జాతరకు బక్రీద్ కు దగ్గర పోలిక ఉంది. బీరప్ప జాతరలో కూడా వేలాది గొర్రెలను మేకలను బలి ఇచ్చి బంధు మిత్రులకు దావత్ ఇస్తారు. హారప్ప నాగరికత నుండి గొర్రెల పెంపకం ఉంది.ఇప్పటికి ఇది కొనసాగుతుంది. ప్రపంచ జంతువు గొర్రె. హరప్పా నాగరికతకు ముందు మల్లన్న, బీరన్నలు అన్ని జంతువులలో శ్రేష్టమైన జాతిని వెతికి తీసి ప్రజా సంక్షేమ సాకారం చేసిన జీవులు.ఇప్పటికీ ప్రాణికోటి ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నాయి. కురుమలకు సంపదగా మలుస్తున్నాయి. గొర్రె, మేక..చీమలు దూరని చిట్టడవి.. కాకులు దూరని కారడవి క్రూరమృగాల వేటల వడిలో అడుగులు వేసిన కురు వీరులు, మచ్చిక చేసిన మన ధీరులు, మన పూర్వీకులు. ఎన్నో క్రూరమృగాల మచ్చిక పరిణామక్రమంలో ఎన్నో ప్రాణత్యాగాల అలజడితో ముందుతరాల ముత్యాల జీవనానికై ధైర్య సాహసాలతో వేసిన అడుగుల ఫలితం మన గొర్రెలు, మేకలు.. గొర్రె పొడవదు.. గొర్రె కరవదు.. గొర్రె చంపదు.. గొర్రె అమాయకానికి అద్దం.. గొర్రె ప్రేమకు ప్రతిరూపం.. గొర్రె మాంసం.. గొర్రె ఎరువు తో పంటలు.. గొర్రె చర్మం డోలు.. గొర్రె వెంట్రుకలు ఉన్ని.. గొర్రె ఉన్నితో దారం.. గొర్రె దారం తో గొంగడి, గొంగడి వస్త్రాలు.. గొర్రె, మేక పాలు అమోఘం,అమృతం, ఆరోగ్యం.. గొర్రె మేకలు తినే చెట్లు గడ్డి ద్వారా కనుకున్నవే ప్రస్తుత ప్రజా, జంతు ఆరోగ్య మందులు.. ఇన్ని విషయాలను తెలుసుకొని మానవులకు, జీవులకు మంచి జీవితాన్ని ప్రసాదించిన మహా యోధులు, రాజాదిరాజులు, వీరాధివీరులు, మల్లన్న, బీరన్నలు.. అందుకే తరతరాలుగా ఎంత పేదరికంలో ఉన్నా వారి పండుగలు ఘనంగా చేస్తాం.వారి పేరు వింటే పూనకంతో ఊగిపోతాం.! పండగ ఏదైనా జంతు బలులు ఇస్తాం.మల్లన్న బీరన్నల మీద ప్రేమలు కురిపిస్తాం. డోలు,తాళాలు, నపేర నాదాలతో, కటార్ల కవాతులతో కడుపులో పోట్లు దించుకొని మాదేవుడి బండారు ఆ పోట్లపై చల్లుకొని సంబరాలు జరుపుతాం. కుక్కను విశ్వాస జీవిగా నిలుపుతాం. మేము..ఈ భూమి పుత్రులం మల్లన్న, బీరన్న, విఠోబా, హరప్పా వారసులం జంతువులను విపరీతంగా ప్రేమించే కురుమ గొల్లల్లం.. అఖండ భారతాన్ని పరిపాలించిన దేవాది దేవుళ్ళ వారసులం..!






## 20 కోట్ల మంది బక్రీద్ జరుపుకుంటారు

20 కోట్ల మంది భారతీయ ముస్లింలు 'ఈద్ ఉల్ అజాహ్' పండుగను (భారతదేశంలో బక్రీద్ అనే పేరుతో) జరుపుకుంటారు. 8-10% ముస్లింలు రూ.10,000 నుండి రూ.50,000 వరకు ధర ఉన్న మేకలు/గొర్రెలను ఖుర్బానీ ఇస్తారు. ఒక లెక్క కోసం సగటు ధర రూ.20,000 ఒక పశువు కొరకు వెచ్చిస్తే.. 2 కోట్లు × రూ. 20000 = రూ. 400,000,000,000. (4 లక్షల కోట్లు). ఎకనామిక్ పాయింట్ ఆఫ్ వ్యూలో చూసినట్లయితే దీని ద్వారా ఎవరు ఎక్కువ లాభపడతారు. ఏ రంగానికి ఆదాయం పెరుగుతుంది, అనేది చూడచ్చు.

## చైనీస్ ఉత్పత్తులు కాదు

'మల్టీ నేషనల్ కంపెనీ' ఉత్పత్తులు కాదు. 100% దేశీయ గ్రామీణ రైతులకు ముఖ్యంగా గొర్రెల కాపారులైన గొల్ల కురుమలకు ఆర్థిక పరమైన మేలు జరుగుతుంది. వీరందరూ భారతదేశంలోని గ్రామీణ రైతులు మాత్రమే. ఒక రైతు సంవత్సరానికి సగటున 10 మేకలను పెంచితే, 2 కోట్లు÷10=20 లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా ఉపాధి పొందవచ్చు. ఇరవై లక్షల కంటే ఎక్కువ మంది రైతులకు ఉపాధి లభిస్తుంది. బక్రీద్ పండుగ సందర్భంగా ఈ జీవాల (పశువుల) పెంపక వ్యాపారానికి, రూ. 4 లక్షల కోట్లతో ఒక వైపు దేశం యొక్క ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. మరియు దాదాపు 20 లక్షల మంది చిన్న కారు గొర్రెల కాపారులైనరైతు కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది.రైతు వ్యాపారం అనేది మతం, కులం మీద ఆధారపడి ఉండదు, కాబట్టి వివిధ వర్గాల రైతులందరూ లబ్ధి పొందుతున్నారు. మేక మాంసాన్ని పేద ప్రజలు, బంధువులు మరియు స్వయంగా, 3 భాగాలుగా పంపిణీ చేస్తారు. కనీసం ఒక మేకను 20 మంది తింటారు, కాబట్టి బక్రీద్ 2 కోట్ల ఐ 20 మందికి = 40 కోట్ల మందికి ఆహారం అందిస్తుంది.





నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...
శుక్రవారం 6 జూన్ 2025 హైదరాబాద్



# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు

## స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
## ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
## బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ




బెంగళూరు : చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

# వేడుకల కన్నా ప్రాణాలు ముఖ్యం

## బెంగళూరు దుర్ఘటనపై కపిల్ దేవ్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, జూన్ 5:** బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనపై ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. తాజాగా స్పందించిన భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వేడుకల కంటే ప్రాణాలు ముఖ్యమని ఈ సందర్భంగా కపిల్ పేర్కొన్నారు. ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో అభిమానులు ప్రాణాలు కోల్పోయారనే వార్త ఎంతో బాధ కలిగించింది. ఇలాంటి ఘటనలు జరగకూడదని కోరుకుంటు-న్నా. ఈ ఘటన తర్వాత మనం మరో విషయం తెలుసుకోవాలి. మరోసారి ఇలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. గొప్ప క్షణాలను వేడుకగా చేసుకునే సమయంలో పెద్ద ప్రమాదాలకు దారి తీయకుండా జాగ్రత్త వహించాలి. భవిష్యత్తులో ఏదైనా జట్టు- గెలిస్తే ప్రశాంతంగా సంబరాలు చేసుకోవాలి. వేడుకల కంటే జీవితాలు చాలా ముఖ్యమైనవి. ఇకపై జాగ్రత్తగా ఉందాం' అని ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్సీబీ సంతాపం

## రూ.5 లక్షల నష్ట పరిహారం ప్రకటన



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ కప్ గెలిచిన సందర్భంగా నిర్వహించిన సంబరాలలో మరణించినవారి సంఖ్య 11కి చేరింది. అలాగే 30 మందికి పైగా గాయపడ్డారని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి ముగిసిన ఫైనల్లో మాజీ రన్నరప్ పంజాబ్ కింగ్స్ పై 6 పరుగుల తేడాతో ఆర్సీబీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ మధ్యాహ్నం.. బెంగళూరుకు సిటీకి చేరుకున్న క్రికెటర్లకు అభిమానులు పెద్దయెత్తున స్వాగతం పలికారు. క్రికెటర్లు చిన్నస్వామి స్టేడియానికి చేరుకున్న క్రమంలో అభిమానులు భారీగా తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇందులో ప్రాణనష్టం సంభవించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆర్సీబీ ఫ్రాంచైజీ, కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్సీఏ) నష్ట పరిహారాన్ని ప్రకటించింది. సంబరాల సందర్భంగా తొక్కిసలాట జరిగి అభిమానులు మరణించడంపై ఫ్రాంచైజీ, కేసీఏ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల నష్ట పరిహారాన్ని ప్రకటించాయి. ఈ సాయం పోయిన ప్రాణాలకు రీప్లేస్ లాంటిది కాదని, దుఖ సమయంలో మరణించిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ వంతు ప్రయత్నమిదని సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాయి. ఇక తొక్కిసలాట జరగడంతో చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన అభినందన సభ, క్రికెటర్ల వ్యాఖ్యానం కూడా రద్దు చేశారు. తాజా తొక్కిసలాట ఘటనపై ఆర్సీబీ అభిమానులతోపాటు క్రికెట్ ప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 18 ఏళ్ల తర్వాత కప్ గెలిచిన ఆనందం కంటే తోటి అభిమనులు చనిపోవడం కలిచి వేస్తుందని పేర్కొన్నారు.ఇక పెద్ద సంఖ్యలో అభిమానులు వస్తారన్న అంచనాతో పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నా ఈ ప్రమాదం జరిగింది. ఆటగాళ్లు నగరంలోకి ఎంటరైనప్పటి నుంచి అభిమానులు వారితోపాటే గుంపులు గుంపులుగా స్వాగతం చెప్పారు. అలాగే సీఎంతో సమావేశం అనంతరం ఓపెన్ టాప్ లో పర్యటన చేయాల్సి ఉండగా, రద్దీ కారణంగా దీన్ని కూడా రద్దు చేశారు. అయితే క్రికెటర్లను చూడాలనే స్టేడియానికి పెద్దయెత్తున అభిమానులు చేరుకోవడం, ఈ క్రమంలో ఎత్తైన గోడలు, చెట్లు, ముళ్లె కంచెలు ఎక్కడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.



# నచ్చితే గుండెల్లో పెట్టుకుని పూజించుకోండి..

11 మందిని బలితీసుకున్న బెంగుళూరు తొక్కిసలాట.. మనకేమని సందేశం ఇచ్చినట్టు..? పదేళ్లయినా నిండని పసివాడు మృతదేహమై కనిపిస్తే అతడి కుటుంబానికి ఎదురయ్యే దుఃఖానికి ఏమని ఖరీదు కట్టగలం..? విజయోత్సవాలు కాస్తా విషాదాంతాలుగా మారడాన్ని, అభిమానాలే ఆయుష్షు తీసుకోవడాన్ని ఏమని అర్థం చేసుకోగలం..?అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ గెలిచి.. టైటిల్ కొట్టి.. అదే జోష్‌లో ట్రోఫీ నెత్తిన పెట్టుకుని తొలిసారి బెంగళూరుకు వచ్చిన ఆర్సీబీ టీమ్‌కి సన్మాన కార్యక్రమం.. వేదిక బెంగళూరు చిన్నస్వామి స్టేడియం. చివరికది పెను విషాదంగా మారి 11 మంది అభిమానుల సంతాప సభ ఔతుందని ఎవరనుకున్నారు? 50 మంది స్ట్రెచర్ల మీద ఆస్పత్రికి తరలివెళ్తారని ఎవరనుకున్నారు?ఎన్నో పరాభవాలు చూశాక%ొ% 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత తమ అభిమాన జట్టు టైటిల్ కొట్టిందంటే ఆ కిక్కే వేరు. సెలబ్రేట్ చేసుకుని తీరాల్సిన సంబరమే అది. కానీ.. అక్కడుండాల్సిన కనీస విచక్షణ ఏమైనట్టు? గేట్లు బద్దలయ్యేలా దూసుకెళ్లి లాఠీచార్జికి సైతం లొంగనంత సాహసం ఎవరు చేయమన్నట్టు? ఒక్కో మృతుడి కుటుంబానికీ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది కన్నడ ప్రభుత్వం. పరిహారాలెలాగూ వస్తాయి.. పోయిన ప్రాణాలు తిరిగి రావుగా?సినిమా రిలీజులు కూడా అభిమానుల చావును కోరుకుంటే దాన్నేమనాలి? తమ ఆరాధ్య నటుడి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్ షో చూద్దామని ఆశపడ్డ ఒక చిన్నోడు, తొక్కిసలాటకు చిక్కి, ఇప్పుడు జీవచ్ఛవంలా మారాడు. మొన్నీమధ్యే బిగ్‌బాస్ ఫేమ్ ఒకరు టైటిల్ గెల్చుకున్న ఆనందంలో ఊరేగింపు చేసుకుంటే అతగాడి అభిమానుల ఓవరాక్షన్ మిగతావాళ్లకు ప్రాణాంతకంగా మారింది. అతిభక్తితో మితిమీరిన విశ్వాసాలతో స్వామీజీల ఆశీర్వాదాల కోసం ఎగబడ్డప్పుడు కూడా తొక్కిసలాట ట్రాజెడీలే క్లయిమాక్సులౌతాయి. రాజకీయ పార్టీల ప్రచార సభలకు, సినిమా ఆడియో ఫంక్షన్లకు వెళ్లి తిరిగొస్తున్నప్పుడు రోడ్డుప్రమాదాల్లో పోయే ప్రాణాలు కూడా విలువ కట్టలేనివే!సినిమా సెలబ్రిటీలు, క్రికెటర్లు అంటే ఎందుకంత మోజు? ఎదురుగా లక్షలాది మంది కనిపిస్తున్నా చంటిపిల్లలు, కుక్కపిల్లలతో వస్తారా? క్రికెట్‌ను క్రికెట్‌లాగే చూడాలి. కిక్కు కావాలంటే కేరింతలు కొట్టాలి.. అల్లరి చేయాలి. అంతేగానీ అర్ధరాత్రి అపరాత్రీ చూసుకోకుండా ఎగేసుకుంటూ పోతే ఇదిగో ఇవేగా పర్యవసానాలు?ఇలా వెర్రెక్కిపోయే పిచ్చి అభిమానుల్లో ఎదిగీ ఎదగని కుర్రాళ్లున్నట్టే%ొ% బాగా చదువుకున్నవాళ్లు, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవాళ్లు కూడా ఉండడం ఒక విషాదం. మనం ఇలా పిచ్చిగా అభిమానించడం వల్లే వాళ్ల పాపులారిటీలు పెరిగి సెలబ్రిటీలౌతారు. అభిమాన హీరోల ప్రతీ మూమెంట్‌ను సెలబ్రేట్ చేసుకోబోయి మనమే ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నాం. మన అత్యుత్సాహాలే మన పాలిట మృత్యువులౌతున్నాయా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# ముందే హెచ్చరించిన గౌతమ్ గంభీర్!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ సంబరాలు విషాదంగా ముగిసాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది అభిమానులు స్టేడియం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో తొక్కిలాసట జరిగింది. ఈ అనూహ్య ఘటనతో ఆర్‌సీబీ సంబరం చిన్నబోయింది.%జ%ఐపీఎల్ 2014 సీజన్‌లో గౌతమ్ గంభీర్ సారథ్యంలోని కోల్‌కతా నైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. ఈ విజయాన్ని కేకేఆర్ సెలెబ్రేట్ చేసుకుంది. ఈడెన్ గార్డెన్స్‌లో విజయోత్సవ వేడుకలు నిర్వహించింది. అయితే ఈ వేడుకల్లో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో అభిమానులు ఈడెన్ గార్డెన్స్‌కు తరలివచ్చారు. అభిమానులను కట్టడి చేసేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకున్నా.. అభిమానులపై పోలీసులు లాఠి చార్జ్ చేయడంపై గంభీర్ ఆవేదనకు గురయ్యాడు. ఈ ఘటనపై హిందూస్తాన్ టైమ్స్ దినపత్రికకు రాసిన కాలమ్‌లో విచారం వ్యక్తం చేశాడు. భవిష్యత్తులో ఇలాంటి వేడుకల్లో పాల్గొనని పేర్కొన్నాడు. 'కేకేఆర్ సన్మాన కార్యక్రమంతో కోల్‌కతా ప్రజలకు కలిగిన అసౌకర్యం పట్ల నేను నిరాశ చెందాను. భారత క్రికెట్ అభిమానులు.. ఈ ఆటకు అత్యంత ముఖ్యమైన వాటాదారులు. కానీ వారిని సరిగ్గా ట్రీట్ చేయలేదు. అమాయకులపై లాఠీ ఛార్జ్ జరిగింది. దేవుడి దయతో కేకేఆర్ టీమ్ ఎన్నో ట్రోఫీలు గెలుస్తుంది. కానీ నేను మాత్రం ఇలాంటి సన్మాన కార్యక్రమాలతో పాటు విజయోత్సవ వేడుకల్లో పాల్గొనను'అని గంభీర్ తన కాలమ్‌లో ప్రస్తావించాడు. తాజాగా ఆర్‌సీబీ విజయోత్స వేడుకల్లో తొక్కిసలాట జరగడంతో గంభీర్‌కు సంబంధించిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. విజయోత్సవ వేడుకలను పూర్తిగా రద్దు చేయాలని నెటిజన్లు కోరుతున్నారు.

# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్..!



సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ 2025 టోర్నీలో సెమీఫైనల్ చేరి ఈ ఘనత సాధించిన అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు. బుధవారం జరిగిన పురుషుల క్వార్టర్ ఫైనల్లో 38 ఏళ్ల వయసున్న నొవాక్ జకోవిచ్ 4-6, 6-3, 6-2, 6-4తో ప్రపంచ మూడో ర్యాంకర్ అయిన అలెగ్జాండర్ జ్వెరెవ్(జర్మనీ)ని ఓడించాడు. ఈ విజయంతో జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. రఫెల్ నాదల్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా జకోవిచ్ నిలిచాడు. అంతేకాకుండా జకోవిచ్‌కు ఇది 51వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్. ఇది ఒక కొత్త రికార్డు. మూడు గంటల పాటు హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ ఆరంభంలో ఇబ్బంది పడ్డాడు. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన జ్వెరెవ్ 6-4తో సొంతం చేసుకున్నాడు. మొదటి సెట్ కోల్పోయిన తర్వాత జకోవిచ్ తన ఆటను మెరుగుపర్చుకున్నాడు. అద్భుతమైన డ్రాప్ షాట్స్, బలమైన డిఫెన్స్‌తో జ్వెరెవ్‌ను ఇబ్బంది పెట్టాడు. జకోవిచ్ తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్‌పై పట్టు సాధించాడు. కీలక సమయాల్లో బ్రేక్ పాయింట్లను మార్చుకోవడంలో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏఎస్‌లతో పాటు 42 విన్నర్లు కొట్టాడు. 29 తప్పిదాలు చేసిన జకోవిచ్.. 35 డ్రాప్ షాట్స్ ఆడి 121 పాయింట్స్ సొంతం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ 4 ఏస్‌లు, 38 విన్నర్స్ కొట్టాడు. 44 అనవసర తప్పిదాలు చేసిన జ్వెరెవ్.. 12 డ్రాప్ షాట్స్ మాత్రమే ఆడి 101 పాయింట్స్ సాధించాడు.సెమీఫైనల్లో ప్రపంచ నెంబర్ వన్, జాన్నిక్ సిన్నర్(ఇటలీ)తో జకోవిచ్ తలపడనున్నాడు. బుధవారమే జరిగిన మరో క్వార్టర్ ఫైనల్లో సిన్నర్ 6-1, 7-5, 6-0 అలెగ్జాండర్ బుబ్లిక్(కజకిస్థాన్)ను చిత్తు చేశాడు. సిన్నర్ ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క సెట్ కూడా కోల్పోలేదు. జకోవిచ్, సిన్నర్ మధ్య హెడ్-టు-హెడ్ రికార్డు 4-4తో సమంగా ఉంది. అయితే ఈ ఇద్దరి మధ్య జరిగిన గత మూడు మ్యాచ్‌ల్లో సిన్నర్ గెలవడం గమనార్హం. ఈ క్రమంలోనే సెమీఫైనల్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మూడు సార్లు ఫ్రెంచ్ ఓపెన్ సాధించిన జకోవిచ్.. 25వ గ్రాండ్ స్టామ్ టైటిల్‌పై కన్నేసాడు. మరో సెమీఫైనల్లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్, ఇటలీకి చెందిన లోరెంజో ముసెట్టి తలపడుతున్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
8 హైదరాబాద్ శుక్రవారం 6 జూన్ 2025




# కాజల్ వెయిటింగ్ ఫర్ ఏ ఛాన్స్..?



సౌత్ స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన కాజల్ అగర్వాల్ ఇప్పుడు అవకాశాలు లేక ఖాళీ అయ్యింది. పెళ్లైన భామలకు అవకాశాలు తక్కువగా వస్తాయి. ఐతే పెళ్లి తర్వాత కూడా స్టార్ హీరోయిన్స్ గా దూసుకెళ్లిన హీరోయిన్స్ చాలామంది ఉన్నారు. ముఖ్యంగా బాలీవుడ్ భామలైతే పెళ్లై పిల్లలు ఉన్నా కూడా ఎక్కడ వెనక్కి తగ్గినట్టు అనిపించరు. ఐతే వాళ్లు అక్కడ పెళ్లైనా గ్లామర్ షో విషయంలో కూడా లిమిట్స్ పెట్టుకోరు. మన దగ్గర ఆ లిమిటేషన్స్ ఉంటాయి కాబట్టే కాస్త వెనుకబడతారు. ఐతే కాజల్ విషయంలో మాత్రం తను సినిమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా కూడా సరైన ఛాన్స్ లు రావట్లేదు. తెలుగులో అమ్మడు టాప్ హీరోయిన్ గా దాదాపు మన స్టార్స్ అందరితో చేసింది కానీ ఇక్కడ ఆఫ్టర్ మ్యారేజ్ పెద్దగా అవకాశాలు రావట్లేదు. మంచు విష్ణు తో ఒక సినిమా, బాలయ్యతో ఒక అవకాశం వచ్చినా అవేవి అమ్మడికి ప్లస్ అవ్వలేదు. సత్యభామ అంటూ ఫిమేల్ సెంట్రిక్ సినిమా కూడా చేసిన కాజల్ ఆ సినిమా వల్ల కూడా ఎలాంటి ఉపయోగం కలగలేదు. అటు కోలీవుడ్ లో కూడా అమ్మడి పరిస్థితి అలానే ఉంది. ఐతే మంచు విష్ణు కన్నప్ప సినిమాలో ఒక రోల్ ఇచ్చాడు. అటు బాలీవుడ్ రామాయణ్ లో కూడా ఒక పాత్ర చేస్తుంది. ఇలానే వచ్చిన పాత్ర చాలని అనుకుంటే మాత్రం కాజల్ ఇక హీరోయిన్ గా కాకుండా సపోర్టింగ్ రోల్స్ మాత్రమే చేయాల్సి వస్తుంది. అందుకే కాజల్ ఒక మంచి అవకాశం కోసం ఎదురుచూస్తుంది. ఆ ఛాన్స్ రావడం అంటూ జరిగితే మళ్లీ తిరిగి అమ్మడు ఫాం లోకి రావాలని అనుకుంటుంది. కాజల్ కాస్త ట్రై చేయాలే కానీ అలాంటి అవకాశం తెలుగు నుంచి వస్తుందని చెప్పొచ్చు. ఎలాగు అమ్మడికి ఇక్కడ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. ఇక్కడే కాజల్ స్టార్ క్రేజ్ సొంతం చేసుకుంది. సో టాలీవుడ్ నుంచే అమ్మడికి ఒక లక్కీ ఆఫర్ రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఐతే ఛాన్స్ లు రావట్లేదు కదా అని సైలెంట్ అవ్వకుండా తన ప్రయత్నంగా ఫోటో షూట్స్ ఇంకా ఆడియన్స్ కి టచ్ లో ఉండే ప్రయత్నం చేస్తే బెటర్ అని చెబుతున్నారు సినీ విశ్లేషకులు.




# రొటీన్ గ్యాంగ్‌స్టర్ థగ్‌లైఫ్

## మణిరత్నం లెవల్‌ను అందుకోలేక పోయిన కథ

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపుతూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయోగించి తప్పించుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నారి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటాడు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ. నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేకపోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమాయణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయింది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.



# నైట్ వేర్ లో శోభిత.. అక్కినేని కోడలి కొత్త పిక్స్ చూశారా?

నటి శోభిత ధూళిపాళ్ల అక్కినేని గురించి అందరికీ తెలిసిందే. నేషనల్ తో పాటు ఇంటర్నేషనల్ లెవెల్ లో గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేసే శోభిత.. అందాలు ఆరబోస్తూనే ఉంటోంది. గ్లామర్ షోతో నెటిజన్లను తెగ ఆకర్షిస్తుంటుంది అమ్మడు. తాజాగా నయా పిక్స్ ను పోస్ట్ చేసిన అమ్మడు.. ఒక్కసారిగా వైరల్ గా మారింది. క్రీమ్ కలర్ నైట్ వేర్ లో ఫొటోలు దిగిన శోభిత.. రకరకాల పోజులు ఇచ్చి అలరించిందనే చెప్పాలి. వాల్ చైర్ లో కూర్చుని సేద తీరుతూ రిలాక్స్ గా కనిపించారు. హెయిర్ లీవ్ చేసి కొంటె చూపుతో ఆకట్టుకుంది శోభిత. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఫొటోస్ అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఒక్క పోజ్ వేరే లెవెల్ అని చెబుతున్నారు. కూల్ అండ్ రిలాక్స్ గా ఉంటూనే ఆకట్టుకుంటున్నారని సందడి చేస్తున్నారు. మేడమ్ సర్ మేడమ్ అంతే అంటున్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్ లోని తెనాలికి చెందిన శోభిత.. టీనేజ్ లోనే మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2013లో జరిగిన మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని కిరీటాన్ని జస్ట్ మిస్ అయింది. ఆ తర్వాత అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా పోటీలకు వెళ్లిన శోభిత.. ఇంటర్నేషనల్ లెవెల్ లో క్రేజ్ దక్కించుకుందనే చెప్పాలి.



# రష్మిక పెద్ద తప్పే చేసిందా?

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో చెప్పాల్సిన పనిలేదు. పాన్ ఇండియాలో అమ్మడు ఓ సంచలనం. తనకంటూ ఓ బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది. నటిగానే కాక తనదైన మార్క్ చలాకీతనంతోనే తనలో ప్రత్యేకతను చాటింది. నేచురల్ పెర్ఫార్మర్ గా తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంది. టాలీవుడ్...బాలీవుడ్ లో తిరుగులేని నాయికగా దూసుకుపోతుంది. సికిందర్ రూపంలో భారీ వైఫల్యం ఎదురైనా ఆ ప్రభావం ఎక్కడా చూపించలేదు. తాను అందుకోవాల్సిన అవకాశాలు అందుకుంటూనే ఉంది. రెండు భాషల్లోనూ ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్ లో మరింత ఫోకస్ట్ గా పనిచేస్తుంది. ప్రచారం లో బాలీవుడ్ భామలకే ధీటుగా నిలిస్తుంది. అయితే ఎంతటి ట్యాలెంటెడ్ అయినా అప్పడ ప్పుడు తప్పిదాలతో దొరికిపోతుంటారు. ఒక్కోసారి అవసారి అవి ప్రభావిన్ని చూపిస్తుంటాయి. కొన్నిసార్లు ఎలాంటి ప్రభావం లేకుండా కనిపిస్తుంది. కానీ దొర్లిన తప్పిదం మాత్రం నెగివిటీకి దారి తీస్తుంది అన్నది వాస్తవం. అందుకు %-%సికిందర్%-% తప్పిదమే ఇప్పుడు నెట్టింట హైలైట్ అవుతుంది. ఈ సినిమా రిలీజ్ అయి నెలలు గుడుస్తుంది? కానీ అంతటి ప్రతిభావంతురాలు సికిందర్ లో పాత్రకి ఎలా కమిట్ అయిందంటూ విమర్శ నాస్త్రాలు సంధించడం మొదలైంది. ఇది ఆలస్యంగా మొదలైనే వైరల్ గామారుతోంది ఇప్పుడిప్పుడే. %-%సికిందర్%-% లో రష్మిక పాత్రను ఎంతో సిల్లీగా తీసి పారేస్తున్నారు. సినిమా మొదలైన 30 నిమిషాల్లోనే రష్మిక రోల్ చనిపోతుంది. అటుపై ఆ పాత్ర సల్మాన్ ఖాన్ కు దెయ్యం రూపంలో కనిపిస్తుంది. సినిమాలో ఈ సన్నివేశాలు ఎంతో గందరగోళంగా ఉంటాయి. ఎలాంటి ఎమోషన్ క్యారీ అవ్వదు. పై పెచ్చి ఆశ్చర్యపోవడం అన్నది ప్రేక్షకుల వంతు అవుతుంది. రష్మిక ఈ పాత్ర ఎలా అంగీకరించింది? అన్న డౌట్ రెయిజ్ అవుతుంది. సల్మాన్ ఖాన్ -మురగదాస్ సినిమా అని ఒప్పుకుందా? ఇంకేమి ఆలోచించలేదా? అన్న సందేహం కలుగుతుంది.

# లోకేశ్ కనగరాజ్‌తో అమీర్ చిత్రం

## ధృవీకరించిన బాలీవుడ్ స్టార్

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమిర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభారతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమీర్ కుండబద్దలు కొట్టాడు. ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు– గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ– ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు– అధికారికంగా ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు నడుం బిగిద్దాం

## కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు ప్రతి ఒక్కరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతు బజారులో ప్రజలకు గుడ్డ బ్యాగులను కమిషనర్ పంపిణీ చేసి, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వినియోగం వలన మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే తిరుపతిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. కూరగాయలు కొనేందుకు వచ్చే వారందరూ గుడ్డ, జూట్ బ్యాగులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి,



అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి యజమాన్యం పంట మార్పిడి అంశాలపై అవగాహన

## డా.శ్రీలత ఏ డి ర్ శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల

**నేటి సాక్షి, కొడిమ్యాల 05.జూన్ :**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం కొడిమ్యాల మండలం చెప్యాలా గ్రామంలో గురువారం నిర్వహించడం జరింగింది.డా. శ్రీలత , ఎ డి ర్,శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి వంటి అంశాల మీద అవగాహన కల్పించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను రైతులకు వివరించారు. యూరియా,ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మే-రకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు.మండల వ్యవసాయ అధికారి%రా%. జ్యోతి మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా గా వాడకూడదని,వరి మొక్కజొన్న పంటలనే



కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి ఎం. అనిల్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే లాభాల గురించి వివరించారు.చివరగా గ్రామం లో ఉ సిరి చెట్లు నాటి కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీలత, రీసెర్చ్ అసోసియేట్ వేణు మరియు రైతులు హాజరు కావడం జరిగింది.

# రేషన్ షాప్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :**గురువారం ధరూర్ మండలం అల్వాల్ పాడు గ్రామంలో రేషన్ షాప్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపులో స్టాక్ నమోదుకు సంబంధించి రిజిస్టర్,ఈ-పాస్ యంత్రం వినియోగం, బయోమెట్రిక్ విధానం,లబ్ధిదారుల సంఖ్య, బియ్యం నిల్వ,బియ్యం తూకం సరిగ్గా ఉందా లేదా,బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలా అందిస్తున్నారని వివరంగా పరిశీలించారు. బియ్యాన్ని స్వయంగా చేతుల్లోకి తీసుకుని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పకుండా లబ్ధిదార్లకు బియ్యాన్ని పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ షాపుల ద్వారా ఆహార భద్రత కార్డు కలిగిన వారికి జూన్,జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 591 రేషన్ కార్డుల్లో 150 కార్డులకు మూడు నెలల రేషన్ పంపిణీ చేసామని కలెక్టర్ కు డీలర్ తెలిపారు.ప్రతి లబ్ధిదారుడికి బియ్యం పొందిన తర్వాత ప్రింటెడ్ రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణి చేయాలన్నారు. సరుకు పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, డీలర్ శశికళ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గనైజర్ల చేతుల్లో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలి

- సీడ్ పత్తి రైతులకు తీవ్ర అన్యాయం...
- ఏ కంపెనీ లేబుల్ లేకుండా శాంపిల్ ఎలా తీశారు?..
- కేవలం ఆర్గనైజర్లతో రైతులు లేకుండా సమావేశాలా!
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల: జిల్లా కేంద్రంలోని సీడ్ పత్తి కంపెనీలు మరియు ఆర్గనైజర్ల చేతుల్లో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని సీడ్ పత్తి రైతులతో కలిసి నడిగడ్డ హక్కుల పొరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆర్గనైజర్లు అనేక రకాలుగా మమ్మల్ని అన్యాయం చేస్తున్నారని ఫెయిల్ అయ్యాయని శాంపిల్ ప్యాకెట్లు రైతులు తీసుకొని వస్తే వాటిని పరిశీలించగా శాంపిల్ ప్యాకెట్లపై ఎలాంటి కంపెనీల లేబుల్ లేవని మరి ఆ శాంపిల్ ఏ కంపెనీలో తీశారని ప్రశ్నించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వాస్తవానికి విత్తన పత్తి ఈ ప్రాంతంలో వచ్చిన నాణ్యత మరెక్కడ రాదని కేవలం ఆర్గనైజర్లు చేసే మోసాల వల్ల, విత్తనాలను కంపెనీలకు ఇవ్వకుండా సగం కు పైగా బయట మార్కెట్లో లేదా చిన్న కంపెనీలకు అమ్ముకోవడం లాంటి తదితర మోసాల వల్ల కంపెనీలు విసుగు చెందాయని మీరు దీంతో కంపెనీలు ఎక్కడ తరలి వెళ్తాయనె భయంతో రైతుల పోరాటం వల్లనే ఇక్కడి నుంచి విత్తనపత్తి కంపెనీలు తరలి వెళ్తాయనె భ్రమలను కలిగిస్తున్నారని అన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న నాయకులకు కమిషన్ ఇవ్వడం కోసం రైతులను అనేక



రకాలుగా మోసం చేస్తూ, రేట్లు తగ్గిస్తామని రైతులను బెదిరింపులకు గురిచేస్తూ కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు.ఫౌండేషన్ సీడ్ విత్తనాలను ఒక కంపెనీ పేరుపై ఇచ్చి శాంపిల్ ను తీసేటప్పుడు ఏ కంపెనీ పేరు లేని ఒక తెల్లని సంచిలో శాంపిల్ తీసినట్లు ఇస్తున్నారని దానిపై ఎలాంటి కంపెనీ పేరు,లేబుల్ లేదని దీని వల్ల విత్తనాలను ఫెయిల్ చేసే అవకాశాలు ఎక్కువ శాతం ఉంటుందని ఈ రకమైన దోపిడీ రైతులపై పెను భారంగా మారుతుందని తెలిపారు.లిమీరిచ్చే ఫౌండేషన్ సీడ్లో బెరుకులు (కల్తీ విత్తనాలు) ఎక్కువ ఉన్నప్పుడు విత్తనాలు ఫెయిలవుతాయి కదా? దీనికి మీరు ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అధ్యక్షతన నిన్న జరిగిన రైతుల సమావేశంలో ఇలాంటి వాస్తవాలు బయటపడతాయనె అసలైన రైతులను పిలవలేదని కేవలం ఆర్గనైజర్లకు చెందిన వారిని మాత్రమే పిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు రంగస్వామి, అవనిశ్రీ, భంగి పరుష మరియు సీడ్ పత్తి రైతులు పాపన్న భీమేష్,నాగన్న,జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్టెం అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 5 :**నారాయణపేట జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు జన్మదిన వేడుకలను గురువారం మరికల్ మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టెం అభిజయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, చిట్టెం మాధవరెడ్డి ల జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మోటార్ సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# మానవత్వం చాటుకున్న రామచందర్ రెడ్డి రమేష్ రెడ్డి



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కుందారపు పోషమల్లు హార్ట్ స్ట్రోక్ రావడం వలన తక్షణమే హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ కావడం జరిగింది విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఖర్చుల నిమిత్తం 10,000 వేల రూపాయలు అందించిన రామ్ చందర్ రెడ్డి హైకోర్టు న్యాయవాది మరియు, ఎస్ఆర్పి సేవాసమితి గ్రూప్ అడ్మిన్ రమేష్ రెడ్డి 5000 రూపాయలు అందించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది

# గుణశేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన..



**నేటి సాక్షి :** వెదురుకుప్పం మండలంలోని మాంభేడు పంచాయతీ వేణుగోపాలపురం గ్రామానికి చెందిన స్థానిక ఎంపిటిసి సభ్యులు గుణశేఖర్ యాదవ్ తల్లి చెంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బండి హేమ సుందర్ రెడ్డి గురువారం గుణశేఖర్ యాదవ్ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మీకు ఏ సమస్య వచ్చిన నేను మీ కుటుంబానికి అండగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ లీడర్ బోడి రెడ్డి నరేష్ రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు సువ్వాల జగదీశ్ రెడ్డి, స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం గద్వాల నియోజకవర్గం లోని గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది.మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం ఈ కార్యక్రమంలో %్రూబూజూ% చైర్మన్ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రామకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రాజప్ప గౌడ్ హనుమంత్ రెడ్డి, సంతోష్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
6 జూన్ 2025




## గద్వాల్ స్వేరోస్ నెట్వర్క్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ నెట్వర్క్ నూతన జిల్లా కమిటీని రాష్ట్ర నాయకులు దేవన్న సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో- కన్వీనర్ నల్లబోతుల కర్ణాకర్ హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులు: అంజి జిల్లా అధ్యక్షులు:బండారి సునంద్ జనరల్ సెక్రెటరీ: గోపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు: 1. రఫీ 2. సురేష్ 3. రమణయ్ 4. బీసన్న అధికార ప్రతినిధి: వేమన్న కోశాధికారి: మధు జాయింట్ సెక్రెటరీస్: 1. కృష్ణారెడి 2. ఆనంద రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ: 1. విజయ్ 2. అశోక్ కార్యవర్గ సభ్యులు: 1.సుధాకర్ ఈ ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర కమిటీకి మరియు మరీ ప్రత్యేకంగా మా సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా నేను స్వేరోస్ ను ఈ జిల్లాలో ముందుకు తీసుకెళ్లి ప్రతి మండలాలలో మరియు గ్రామాలలో అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ స్వేరోస్ యొక్క ముఖ్య నినాదాలను అనగా అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, మరియు ఆత్మగౌరవం అనే ఈ నినాదాలను ముందుకు తీసుకెళ్లి నేను స్వేరోస్ బలపరుస్తానని నేను ఈ విధంగా తెలియజేస్తా ఉన్నానని బండారి సునంద్ గారు అన్నారు. అదేవిధంగా ఈ జోగులాంబ గద్వాల జిల్లాలలో చదువుకు దూరంగా ఉన్న ఈ జిల్లాను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లే విధంగా నేను పని చేస్తా అని మాట ఇస్తున్న అని అన్నారు. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి జిల్లా కమిటీకి మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మరియు మా ఈ జిల్లా కమిటీ లో ఉన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి

### అఖిల పక్ష పార్టీలు ప్రజా సంఘాలు




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని గద్వాల రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని 12 గ్రామాల రైతులు గత తొమ్మిది నెలలుగా శాంతియుతంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నారని అన్నారు జనవరి నెలలో రైతుల నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం తరఫున మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ పరిశ్రమను రద్దు చేస్తామని రైతులకు హామీ కూడా ఇచ్చారని అన్నారు కానీ రైతుకు వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండగా అర్ధరాత్రి కంపెనీ యాజమాన్యం జెసిబిలు కంటైనర్ల సహాయంతో కూలీలను తీసుకువచ్చి ఏకపక్షంగా నిర్మాణానికి పనులు చేపట్టారని విమర్శించారు 20 మందికి పైగా బౌన్సర్లను ప్రైవేటు వ్యక్తులను తీసుకొచ్చి నియంతృత్వంతో పరిశ్రమ పనులను వేగవంతం చేస్తున్నారని విమర్శించారు శాంతియుతంగా నిరసన చేపట్టడానికి వచ్చిన రైతులపై భౌతిక దాడులకు పాల్పడుతూ అసభ్య పదా జాలంతో దూషించారని విమర్శించారు రైతులపై దాడులు చేయడమే కాకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని అఖిలపక్ష సామాజిక ప్రజా సంఘాల రాజకీయ పార్టీల నాయకు లని బలవంతంగా నిర్బంధంలోకి తీసుకున్నారని విమర్శించారు కావున ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణా అనుమతులు రద్దు చేసి రైతులపై దాడులకు పాల్పడ్డ కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి రైతులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు వెంకటస్వామి కుర్వా పల్లయ్య వాల్మీకి సింగరాజు మద్దిలేటి సుభాన్ టవర్ మబ్బుల్ ఆంజనేయులు జమ్మి చెడు కార్తీక్ బీరెల్లి దానయ్య నాగన్న ఉప్పేర్ నరసింహ శ్యాం ప్రసాద్ భాస్కర్ జోషి మాణిక్యం రవి విజయ్ రాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు ధన్యవాదాలతో జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయ సామాజిక ప్రజా సంఘాలు

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మార్పు చెందాలి

- **ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి**
- **భద్రాద్రి, వరంగల్ సీసీయఫ్, డి భీమా నాయక్**



**నేటి సాక్షి హన్మకొండ:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు వారి ప్రవర్తనలో మార్పు తెచ్చుకోని, ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భద్రాద్రి వరంగల్ సి సి ఎఫ్ ఈ భీమా నాయక్ సూచించారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఔల్స్), హన్మకొండ అటవీశాఖ లు సంయుక్తంగా గురువారం పట్టణంలోని కాకతీయ జూ పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా ప్రపంచ




పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరుతూ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని హనుమకొండ జిల్లా అటవీ శాఖాధికారి అనూజ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి సైకిల్ ర్యాలీ ని ప్రారంభించారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమం ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఏజే పెడల్స్ అధినేత జయంత్, శ్రేయాన్, నిఖిల్ సంయుక్తంగా నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమా నాయక్ మాట్లాడారు. ప్రకృతి నుండి లభించే వనరులతో జీవితాన్ని సుఖమయం చేసుకునే మనం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనదేనని అన్నారు. ప్రకృతి వనరులను దుర్వినియోగం చేయరాదన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పర్యావరణ కాలుష్యం పెరగకుండా జాగ్రత్తలు తీసుకుని సుస్థిర అభివృద్ధి సాధించే ప్రయత్నం చేయాలన్నారు. రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయన్నారు. విపరీతమైన వర్షాలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలకు పర్యావరణ కాలుష్యమే కారణమని పేర్కొన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోకుండా కాపాడుకోవాలన్నారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో పర్యావరణ పరిరక్షణ కూడా అంతే అవసరమని అన్నారు.

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం- వరంగల్, హన్మకొండ, జనగాం డి.ఎఫ్.ఓ. అనుజ్ అగర్వాల్**

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వరంగల్ హనుమకొండ జనగాం డి.ఎఫ్.ఓ అనూజ్ అగర్వాల్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పర్యావరణ పరిరపక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్క రూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధించుకోవాలని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిత్య జీవితంలో ఒక భాగమైందని, ఏ ఇంట్లో చూసినా ఇవి ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. రీ సైక్లింగ్‌కు ఉపయోగపడని ప్లాస్టిక్ సంచులు అతిగా వాడి ఎక్కువగా పడేస్తున్నారన్నారు. దీంతో భవిష్యత్తులో చాలా ప్రమాదం సంభవిస్తుందని పర్యావరణ హితులు హెచ్చరిస్తున్నారన్నారు. ఏటా భారీ సంఖ్యలో పక్షులు, జీవులు ఈ ప్లాస్టిక్ బారిన పడి నశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్లాస్టిక్ అంతం-ప్రపంచ పంతం కావాలి- ఔల్స్, సంయుక్త కార్యదర్శి పిట్టల రవిబాబు**

ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ముందుగా ప్లాస్టిక్ అంతం ప్రపంచ పంతం కావాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త కార్యదర్శి పిట్టల రవిబాబు సూచించారు. పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరు భాద్యతగా భారత రాజ్యంగంలోని ఆర్టికల్ 51 ఏ/(జి) ప్రకారంగా ప్రతి భారత పౌరుని యొక్క ప్రాథమిక విధిగా మనచుట్టు ఉన్న పర్యావరణంలోని అడవులు, నదులు, సరస్సులు, భూమి, మట్టి, ఇసుక గాలి, నీరును కాలుష్య కోరలనుండి రక్షించుకుంటూ మూగ జీవాలైన జంతువుల పట్ల భూత దయ కల్గి ఉండాలన్నారు. సహజ వనరులను రక్షించాలని కోరారు. అదే విధంగా ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ గ్లోబల్లి" అనే అంశాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు భాద్యతగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేదించి, మాంసాన్ని గాని, చేపలను గాని, చికెన్ తెచ్చుకోవడానికి ప్లాస్టిక్ సంచులకు బదులు స్టీల్ బాక్స్ లను ఉపయోగించాలని, బజారుకు వెళ్ళినపుడు చేతి సంచులను, జూట్ బ్యాగ్ లను తీసుకెళ్ళాలని కోరారు. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు పాటిస్తేనే ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ అంతమవుతుందని, సుస్తిర పర్యావరణాన్ని రాబోయే తరాలకు ఇవ్వగలమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అటవీ, వన్యప్రణుల, పక్షుల ఛాయా ఛిత్రాలను పర్యావరణ విద్య ప్రదర్శన కొరకు ఆవిష్కరించి విద్యార్థులతో పాటు తిలకించారు.

ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దుకోవాలి- జూ పార్క్ రేంజ్ అధికారి బి మయూరి

ప్రకృతి పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ముందుగా ప్లాస్టిక్ రైటర్ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని జూపార్క్ రేంజ్ అధికారి బి మయూరి అన్నారు. ఈ సవంత్సరం జూపార్క్ ను ప్లాస్టిక్ రహిత జూ గా మార్చుతున్నామన్నారు. అదే విధంగా జూపార్క్ కు ఒక తెల్ల పులి, సింహాలను తెచ్చే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. జూ పార్కు అభివృద్ధి కొరకు రూ. 5 కోట్ల నిధులు కేటాయించినందుకు పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సాంకేతికంగా సహకరించిన ఔల్స్ అధ్యక్షులు ఇందారం నాగేశ్వర్ రావు, వన సేవ సమితి కార్యదర్శి జి నరేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యార్థులకు బహుమతులు అందజేత...**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 4న జూ పార్కు లో విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అతిథులను ఔల్స్ యన్.జి.ఓ. అటవీ ఛాయాచిత్ర మోమెంటోలతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, వరంగల్, తేజస్వి హై స్కూల్, హనుమకొండ, డాఫడిల్స్ హై స్కూల్, హనుమకొండ, ప్లాటినం జూబ్లీ హై స్కూల్, హనుమకొండ నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ సిబ్బంది, జూ పార్కు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తనయుడి చేతిలో తండ్రి హతం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తొట్లె ఎర్రయ్య(65)ను అతని కుమారుడు మల్లేశం గొడ్డలితో కొట్టి చంపాడని ఎస్ఐ సుధీర్రావు తెలిపారు. ఎర్రయ్య దంపతులకు ఇరువురు కుమారులు కాగ పెద్ద కుమారుడు గతంలోనే చనిపోగా ఎర్రయ్య భార్య 18ఏళ్ల క్రితమే మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. మల్లేశంను అతని తండ్రి ఎర్రయ్య చిన్నప్పటి నుండి అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసాడని తెలిపారు. అయితే మల్లేశం మానసిక స్థితి సరిగా ఉండకపోవడంతో తండ్రి అన్నీ తానై తండ్రి కూలీ పనులు చేస్తూ అతన్ని పెంచి పోషించాడని చెప్పారు. అయితే తండ్రి కొడుకులు తరుచు ఇంట్లో గొడవ పడుతుండేవారని బుధవారం రాత్రి మళ్లీ గొడవ పడ్డారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే మల్లేశం తండ్రిని గొడ్డలితో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలకు గురై పడిపోయి ఉన్నాడని ఎవరూ చూడకపోవడంతో రక్తస్రావం జరిగి మృతి చెంది ఉంటాడని ఎస్ఐ చెప్పారు. గురువారం ఉదయం ఇంటి నుండి ఎవరు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన ఇంటి సమీపంలోని వ్యక్తులు వచ్చి చూడటంతో ఈ ఘటన బయటకు పొక్కిందని ఎస్ఐ వివరించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి పంపి కేసు నమోదు చేసుకొని సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.

## రాయికల్ తహసీల్దార్ గా నాగార్జున




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ తహసీల్దార్గా ఎస్. నాగార్జున గురువారం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన ఖయ్యుం సౌదికి వెళ్లగా డిటిగా ఉన్న గణేష్ను ఇంచార్జ్ తహసీల్దార్గా నియమించగా ఈనెల3న గణేష్ ఎసిబికి చిక్కారు. దాంతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నాగార్జునను రాయికల్కు బదీలి చేయగా ఆయన రాయికల్ తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించారు. ప్రజలు రెవెన్యూ సదస్సుల్లో తమ భూ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంతా త్వరగా పరిష్కారం చూపుతానని తెలిపారు.

## ఒంటరితనం భరించలేక వృద్ధుడు ఆత్మహత్య



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** ఒంటరితనాన్ని భరించలేక వృద్ధుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి పరశురాములు ట80ఊ కు ముగ్గురు కూతుళ్ళు ఒక కొడుకు ఉన్నారు. అందరికి పెళ్ళిళ్ళు అయిపోయాయి. గత కొన్ని ఏండ్లుగా తండ్రి కొడుకులు వేరు వేరు ఇంట్లో ఉంటున్నారు. ఉపాధి కోసం కొడుకు విదేశాలకు వెళ్ళాడు. పరశురాములు బార్య ఐదేళ్ల క్రితం చనిపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. ఒంటరిగా ఉంటున్న ఆయన గురువారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతిని కోడలు అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తాంద్ర నరేష్ తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి ని అమలు చేస్తుందని , భూ సమస్యలు ఉన్న రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నరేందర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఖాసీంపేట లోని రైతు వేధిక లో భూ భారతి రేవెన్యూ సదస్సు ను తహశీల్దార్ ఆద్వర్యంలో నిర్వహించారు. నేడు శుక్రవారం పారువెల్ల గ్రామంలో కొనసాగుతుందని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ నరసింహాచారి, ఆర్ ఐ లు రజనీకాంత్, రఘు, రేవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



# ఇథనాల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

**తిప్పారపు శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి**

**నేటి సాక్షి,బెజ్జంకి:** బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ,పోతారం గ్రామాల పరిధిలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు .బెజ్జంకి మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యవర్గ సమావేశం సందర్భంగా సిపిఎం బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇథనాల్ కంపెనీ రద్దులకై ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు, పోరాట ఫలితంగా నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో ఇథనాల్ కంపెనీ రద్దయింది అలాగే ఇప్పుడు జోగులాంబ గద్వాల జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటం నడుస్తుంది ఈ పోరాటం కూడా విజయవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయనీ నల్గొండ జిల్లాలో కూడా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక ఉద్యమం పెద్ద ఎత్తున ఈ పోరాటాల స్ఫూర్తి తోటి మన మండలంలో కూడా పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు ఉద్యమంలో కలిసి రావాలని సిపిఎం పార్టీ కోరుతుందని మండలంలో ఉన్న అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కలిసి రావాలని బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెని వలన చుట్టూ 10 గ్రామాల పరిధిలో భూసారం దెబ్బతిని పంటలు పండక ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కంపెనీ నుండి వెలువడే విషవాయువుల వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని. ప్రకృతి ద్వంసం అయి కాలుష్యం బారిన పడి ప్రజల



ఆరోగ్యాలకు, ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తరతరాలుగా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఇక గ్రామాలలో ఉండే పరిస్థితి ఉండదని, భూగర్భజలాలు అడుగంటి పోయి త్రాగునీరు, సాగునీరు పంటలపై ప్రభావం పడి ప్రజలు జీవించలేని పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కంపెనీ పరిధిలోని గ్రామాల ప్రజలు కంపెనీ నిర్మాణం చేపట్టవద్దని నిరసనలు తెలియజేస్తున్నా కంపనీ యాజ మాన్యం పట్టించుకోకుండా పనులను కొనసాగిస్తుందని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ఇథనాల్ కంపనీ అనుమతులు రద్దు చేయాలన్నారు.లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయి కృష్ణ, బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**

**నేటి సాక్షి - మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 5 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో దుమల అనిల్ ఆశవ్వ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో భూమి పూజ కొత్తూరి మధు లతిక నిర్వహించారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ అర్హులందరికీ సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు ఎవరికైనా ఇల్లు మంజూరు కాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అందరికీ దశలవారీగా ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆశమ్మ నాకు ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్,మాజీ ఎంపిటిసి దాసరి శంకర్,మాజీ సర్పంచ్ ఊరుమడ్ల నరసయ్య, దూమల అనిల్, సంధ్య, దంపతులు , లతీక, దంపతులు దుమల కాంతయ్య, దుమల కాసిం, ప్రేమ్ కుమార్,దేవానందం, వెంకట చారి, చిట్యాల గంగారం,నల్ల అంజయ్య, గంగారాం దుమల సాయిలు, మనోజ్, నరసయ్య నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు జీవో 89 విడుదల కాంగ్రెస్ పుణ్యమే

**కలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్**

**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 5 :** 40% వైకల్యం కలిగిన దివ్యాంగులకు చదువుతో సంబంధం లేకుండా వారి వారి అవసరాన్ని బట్టి ఉచితంగా పరికరాలు ఇవ్వాలని గత పది సంవత్సరాల నుండి వికలాంగుల సంఘాలు ఎన్నో ఉద్యమాలు చేసిన అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం చేత లక్షలాది మంది దివ్యాంగులు పరికరాలు అందక నానా అవస్థలు పడాల్సిన అవసరం ఏర్పడింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలలో భాగంగా అందులో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వాటిలో జీవో 89 ని అమలు చేయడం కొరకు రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క గారు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు కొరకు ఎంతో కృషి చేశారు ఈ జీవో అమలు కావడం వల్ల తొమ్మిది రకాల దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాలను పొందే అవకాశం కలిగిందని నగేష్ గౌడ్ అన్నారు ఈ ఉచిత పరికరాల కొరకు 40% వైకల్యం ఉన్న ప్రతి దివ్యంగునికి ఈ సహాయ పరికరాలు అందుతాయని ఆయన అన్నారు జీవో 89 అమలుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క గారికి వికలాంగుల



సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క గారికి కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అర్జీ-1 ఏరియా నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కార్పొరేట్ ఆదేశాల మేరకు ఆర్ జి 1 ఏరియా జి.యం కార్యలయం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అర్జీ-1 ఏరియా జియం లలిత్ కుమార, హాజరు అయి జియం కార్యాలయ సిబ్బందికి అందరి చేత పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు పాటు పడాలని ప్రతిజ్ఞ నిర్వహించటము జరిగినది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ... కార్పొరేట్ ఆదేశాల మేరకు జూన్ 5 పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని దానికి ప్రతి ఒక్కరు తప్పని సరిగా పర్యావరణ పరిరక్షణకు పాటు పాడాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతముగా పెరిగిపోతున్నదని దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటలని అదే విధంగా మనం పీల్చే గాలి త్రాగే నీరు మరియు పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్క సారి ఆలోచించుకొని వాటిని మనం కలుషితం కాకుండా నివారించి పర్యావరణాన్ని మరియు




ప్రకృతిని మనం కాపాడుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ ద్వారా మొక్కలను నాటటమే కాకుండా వాటిని పునర్జీవం కూడా కల్పిచటం జరుగుతుందని సింగరేణి పరీవాహక ప్రాంతాలలో అత్యధిక శాతం మొక్కలను నాటటం జరుగుతుందని జియం తెలిపారు. ప్రతి ఒక్కరు కుడా ప్లాస్టిక్ వాడటం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ జియం క్వాలిటీ బైద్య, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సిఎంఓఏఐ శ్రావణ్ కుమార్, ఏఐటియుసి ప్రతినిది రాజు, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఇతర అధికారులు నాగేశ్వర్ రావు, దాసరి వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, కుమార స్వామి, జితేందర్ సింగ్, సాయి ప్రసాద్, ధన లక్ష్మి బాయి, బీమా, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, ఇతర అధికారులు, జీఎం ఆఫీస సిబ్బంధి పాల్గోన్నారు.

# జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించాలి- కలెక్టర్ ప్రావీణ్య

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలను నిర్వహించారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న క్రీడాకారులు భవిష్యత్తు లోనూ క్రీడాంశాల్లో ప్రతిభను చాటుతూ కొనసాగాలన్నారు. క్రీడాకారులుగా రాణించడం ద్వారా భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో విద్యా, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. విద్యా ఉద్యోగ అవకాశాలు స్పోర్ట్స్ కోటాలో ఉన్నందున తల్లి దండ్రులు తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంతకు ముందు కంటే ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో వివిధ క్రీడాంశాల్లో పాల్గొనడం అభినంద నీయమన్నారు. జిల్లా యువజన, క్రీడాధికార సంస్థ, వివిధ క్రీడా అసోసియేషన్లు, తల్లి దండ్రుల ప్రోత్సాహంతో అధిక సంఖ్యలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 36 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రతి చిన్నారి ఏదో ఒక క్రీడాంశాలలో పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో కోచ్ లు , రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేశారని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వంతో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక స్థైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు దోహద పడతాయన్నారు. తద్వారా బావి జీవితంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలతో పాటు జిల్లా యువజన క్రీడాధికార సంస్థ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తారని, చిన్నారులకు ఇష్టమైన, ఆసక్తి ఉన్న క్రీడాంశాలలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విద్యతో పాటు క్రీడల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించినట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తయారవుతారని అన్నారు.వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకున్న చిన్నారులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, క్రీడల్లో రాణించే విధంగా కృషి చేసిన కోచ్ లు, అసోసియేషన్ల ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో ఎక్కువ మంది పాల్గొనే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో రాణించే తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జేఎన్ఎస్ స్టేడియం అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బహుమతులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్యాం ప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లిల్లీ ఫ్లోరెన్స్, వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు యాదిరెడ్డి, కోచులు నరేందర్, శ్రీమాన్, ఎండి అఫ్జల్, జీవన్ గౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్, దేవిక, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్లో అటవీ సిబ్బంది బైక్ ర్యాలీ



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ రేంజ్ అటవీ అధికారులు గురువారం రాయికల్ నుండి చింతలూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అటవీ రేంజి కార్యాలయం నుండి ప్రారంభమైనటువంటి బైక్ ర్యాలీ చింతలూరు అటవీ ప్రాంతం వరకు కొనసాగింది. ఆనంతరం గ్రామస్తులు, స్కూల్ విద్యార్థులతో కలిసి అటవీ సిబ్బంది చింతలూరు అటవీ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాయికల్ రేంజ్ ఆఫీసర్ భూమేష్, చింతలూరు సెక్షన్ ఆఫీసర్ మల్లన్న, బీట్ అధికారులు ఎం రమణారెడ్డి, పాష, చంద్రశేఖర్, ఇలియాస్, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అమృత్ 2.0 వందరోజుల కార్యక్రమం



**నేటిసాక్షి, రాయికల్ :** అమృత్ 2.0 వందరోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. .ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ,"అమృత్ 2.0 ద్వారా పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, పట్టణ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,మెప్మా డీఎంసీ సునీత, టీఎంసీ శరణ్య, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవం ను సద్వినియోగం చేసుకోవాలి

**- వ్యవసాయ అధికారి సంతోష్**

**నేటి సాక్షి, బెజ్జంకి:** జూన్ 06 నుండి 08 వరకు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతు మహోత్సవం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి సంతోష్ రైతులకు తెలిపారు.ఈ కిసాన్ మేళా లో స్టాల్స్ లో అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానం తో కూడిన విత్తనాలు, యంత్రాలు, వివిధ పరికరాలు ప్రదర్శన చేస్తారని,శాస్త్రవేత్తలతో సాంకేతిక సదస్సులు ఉంటాయని,శుక్రవారం రోజున జిల్లా యంత్రాంగం ద్వారా కేటాయించిన బస్సుల లో రైతులను తీసుకొని వెళ్లే వెసులుబాటు చేశారని, ఈ కార్యక్రమంలో ఆసక్తి గల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి హుస్నాబాద్ కిసాన్ మేళాకి రావాలని మండల వ్యవసాయ అధికారి సంతోష్ కోరారు.


## నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటిసాక్షి, రాయికల్:** మండలంలోని తాట్లవాయి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా ఎనుగంటి మహేష్ ను సంఘ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శేఖర్, వినోద్, మహేష్, రాజు, అంజిత్ మైపాల్, గంగారెడ్డి, నర్సయ్య, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**నేటి సాక్షి రామడుగు, (పురాణం సంపత్):** గ్రామాలలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం రామడుగు మండలం శ్రీరాములపల్లి,చిప్పకుర్తి గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి రెవెన్యూ సదస్సును సందర్శించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాముల పల్లి గ్రామంలో 46,చిప్పకుర్తి గ్రామంలో 11 అర్జీలను రైతుల వద్ద నుండి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్,తహసిల్దార్ రాజేశ్వరి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
6 జూన్ 2025




## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలి

- స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్..
- ముగిసిన సిపిఎల్ 3.. విజేతలకు బహుమతులు

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎల్ సీజన్ త్రీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు.తద్వారా శారీరకంగా దృఢంగా ఉ ఒడటానికి క్రీడలు దోహదపడుతుందన్నారు.. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని అన్నారు.. అనంతరం బహుమతుల దాత మర్రి రమేష్ , నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో



నిర్వాహకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ ప్రతి ఒక్కరికి పరిరక్షించాల్సిన బాధ్యత




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిదని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, కమిషనర్ ఎఫ్ ఎ సి జె. అరుణ శ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ , సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ , ఎన్ టి పి సి , అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ , జి పి పి పి పి జి స్వచ్ఛంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. చెట్లను పెంచాలని అన్నారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు.కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం గా ఏర్పడ్డారు. ఈ సంధర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సింగరేణి అధికారి డెనిల్ కుమార్ , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వి . శుక్లా , ఎన్ టి పి సి అధికారి కె వి రావు , అల్ట్రా టెక్ సిమెంట్ జి ఎం ఎస్ రెడ్డి , కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్ , కనక జ్యోతి , రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి ,శంకర్ రావు , మెప్మా టి ఎం సి రజనీ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రామగుండం పట్టణ ప్రకృతి వనం , నగర వాటిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న స్వశక్తి మహిళలలో ఆసక్తి ఉన్న వారిని అమృత్ మిత్రలుగా నియమించి వారిచే మొక్కలు నాటించి సంరక్షణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 30 మంది స్వశక్తి మహిళలు అమృత్ మిత్రలుగా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాభాజ్ , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తేజస్విని ,




ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సిబ్బంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత

- 20వేల రూపాయలు అందజేసిన కళాశాల చైర్మన్
- నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించడమే లక్ష్యం

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల. ఇటీవల విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థి రాచపల్లి మోక్షిత్ 2835వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో పైచదువుల నిమిత్తం పేదరికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపల్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రవికుమార్, మాట్లాడుతూ... జేఈఈ అడ్వాన్స్ విద్యారత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత అందించడం అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. టాపర్లు పేదరికం అనే ఇబ్బందితో పైచదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం



చేశామని తెలిపారు. చివరి శ్వాస వరకు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల రూపంలో ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ %వీ%.వెంకన్న మరియు లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి పాల్గొన్నారు.

## భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మరికల్ మండల తాసిల్దార్ రామకోటి

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 5 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని మరికల్ మండల తాసిల్దార్ రామకోటి అన్నారు. గురువారం మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం, కన్మనూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భూభారతి కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ మరికల్ మండల తాసిల్దార్ రామకోటి మాట్లాడుతూ భూ సమస్యలను దరఖాస్తు రూపంలో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన వివరించారు. అనంతరం మరికల్ మండల తాసిల్దార్ రామకోటికి ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ సర్పంచ్ రవికుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం గ్రామ నాయకులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిట్టెం అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 5 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టెం అభిజయ్ రెడ్డి, చిట్టెం మాధవరెడ్డి ల జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభి జై రెడ్డి మాధవరెడ్డి లకు కార్యకర్తల ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ గౌడ్, రామచంద్రయ్య, నరేంద్ర గౌడ్ లక్ష్మయ్య గౌడ్ సుధాకర్ రెడ్డి రఘు నరేందర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



**నేటిసాక్షి (కె గంగాధర్ )పెగడపల్లి :** పెగడపల్లి మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన కోచ్చేరువు గుట్ట ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా బూర్గు జలపతి, వైస్ ప్రెసిడెంట్ గా, మడిగెల తిరుపతి, పెయ్యాల రాజు, ప్రధాన కార్యదర్శి గా అందె తిరుపతి, జనరల్ సెక్రటరీ గా బాలుసాని శ్రీనివాస్, కట్ల రాజ్ కుమార్, క్యాషియర్, బేతి సత్యనారాయణ, గౌరవధ్యక్షులుగా కామటం మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎనుగుల రవీందర్. క్యాస అంజన్న పంజాల క్రాంతి, బూర్గు తిరుపతి, సుంకె దుర్గ ప్రసాద్, మద్దెల అశోక్, రాగల్ల శంకర్, నాగిరెడ్డి ప్రశాంత్, గొనె తిరుపతి, బూర్గు అంజన్న, ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమం లో క్యాస గవస్కర్, శేఖర్ నెంబర్ మల్లన్న, క్యాస శంకర్, మడిగేలా మనోహర్, బాలుసాని సురేష్, మల్లేశం, శ్రీనివాస్ క్యాస సాగర్, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...




## తుడా లేఔట్ల లో మౌళిక సదుపాయాలు కల్పించండి

**ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన లేఔట్లలో ప్రజలకు అవసరమయ్యే మౌళిక సదుపాయాలు కల్పించాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళం సమీపంలో ఏర్పాటు చేసిన శేషాచల హిల్ వ్యూ లే అవుట్ ను గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ లేఔట్ నందు అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. లే అవుట్ నందు అనధికారిక నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు ఎస్.హెచ్.వి. లే అవుట్ నందు పార్కులను పరిశీలించి ఆక్రమణలకు గురి కాకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, ప్లానింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి మనిషి బాధ్యత



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నాయుడుపేట:– పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం అలవాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలని మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎస్ కే పజిల్లుల్లా ఆధ్వర్యంలో పట్టణంలో ఏ ఎల్ సి ఎం హై స్కూల్ ఆటస్థలంలో జరిగిన పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని మొక్కలు నాటడం, చెట్లను కాపాడుకోవటం జీవితంలో బాగామవ్వాలని అప్పుడే మనిషికి మనుగడ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ,పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్లపూడి.రాజేష్, కరీంభాయి.చెంచయ్య,మైలారి.రాజశేఖర్,మొండెం బాబు, గూడూరు.సుధీర్ రెడ్డి,అవధానం సుధీర్, పలువురు నాయకులు, మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే విజేతలను అభినందించిన వరంగల్ ఎంపీ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఉత్తరాఖండ్ రాష్ట్రం, హరిద్వార్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన హనుమకొండ జిల్లా బి యం ఆర్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కుమతి, కటాస్ విభాగంలో విజేతలుగా నిలిచిన 6 మంది విద్యార్థులను ఎంపీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... ఆత్మరక్షణ కొరకు కరాటే తప్పనిసరని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. బాలికలు చదువుతో పాటు, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ఎంపీ అన్నారు.ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. శిక్షణ కల్పిస్తున్న కరాటే మాస్టర్ లను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కరాటే రిఫరి సంతోష్, మరియు కరాటే కోచ్ లు గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- **ప్లాస్టిక్ ను నిర్మూలించాలి**
- **మరికల్ లో ర్యాలీ**

**నేటి సాక్షి,నారాయణపేట,, జూన్ 5 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని వార్డులలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ను నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా జడ్పీ సీఈవో జెడ్ పి సి శైలస్ కుమార్, మండల ఎంపీడీవో కొండన్న, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ సూర్య మోహన్ రెడ్డి, , గొల్ల కృష్ణయ్య,బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, గోవర్ధన్, గొల్ల రాజు, కాటికొండ ఆంజనేయులు ఆనంద్ కుమార్, కే సూర్య ప్రకాష్ ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు అన్వర్, మరికల్ గ్రామ ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టిపిసిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం అండ్ తెలంగాణ పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడం.. ఉద్యోగులు.. స్థానిక సమాజంలో అవగాహన పెంచడం లక్ష్యంగా ప్రభావవంతమైన కార్యక్రమాల శ్రేణితో 2025ను ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంది ఉదయం 6:30 గంటలకు ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్, పిటిఎస్ నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత నేతృత్వంలో గ్రీన్ వాక్ను ఉత్సవంగా జెండా ఊపి ప్రారంభించడంతో ప్రారంభమైంది. ఎంజి స్టేడియం సమీపంలోని తోటల పెంపకం స్థలంలో పాల్గొన్న పాల్గొనేవారు సమావేశమయ్యారు, అక్కడ వారికి ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ గ్రూప్ (ఇఎంజి) విభాగం హృదయపూర్వకంగా స్వాగతం పలికింది.పర్యావరణ పరిరక్షణ పట్ల సమిష్టి బాధ్యతను నొక్కి చెబుతూ సమంత ఆంగ్లంలో, తెలంగాణ జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్ హిందీలో పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఎన్ టి పి సి డైరెక్టర్ (ఆపరేషన్స్) సందేశాన్ని జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కెసి సింఘా రాయ్ పంచుకున్నారు, ఇది స్థిరమైన పద్ధతులు, పర్యావరణ నిర్వహణ పట్ల కంపెనీ నిబద్ధతను హైలైట్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి ఉన్న అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# ధన్వాడ మండల తాసిల్దార్కు రైతుల వినతి

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 5 :** రైతులు పండించి అమ్మిన సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చుట గురించి ధన్వాడ మండల తాసిల్దార్ సింధుజకు రైతుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం రైతులు మండల తాసిల్దార్ తో మాట్లాడుతూ రైతులు అమ్మిన సన్న వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇంకా రైతు ఖాతాలో పడలేదు రైతులకు ప్రభుత్వం సన్న రకానికి 2320 రూపాయల ప్రకారం కొన్నది. మన తెలంగాణ ముఖ్యమంత్రి గౌ " రేవంత్ రెడ్డి గారు సన్న రకాన్ని పండించండి క్వింటాలకు 500 రూపాయలు బోనాస్ వేస్తాం అని రైతులకు చెప్పడం జరిగింది. రైతులు ఎక్కువగా సన్న రకాన్ని పండించారు ఇంతవరకు 500 రూపాయలు బోనస్ రాలేదు వర్షాకాలం వచ్చింది వర్షాలు పడుతున్నాయి రైతులు పత్తి విత్తనాలు వరి విత్తనాలు కందులు ఆముదాలు చిరుధాన్యాలు మరియు ఫర్టిలైజర్ మందులు తీసుకురావడానికి ఇబ్బందులు పడుతున్నారు బోనస్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. రైతులను దృష్టిలో పెట్టుకుని రైతులు ప్రభుత్వానికి అమ్మిన సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల ప్రకారం బోనస్ వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము జిల్లా కలెక్టర్ గారు జిల్లా వ్యవసాయ అధికారులు రైతులను దృష్టిలో పెట్టుకొని 500 రూపాయల బోనస్ రైతులకు సకాలంలో అందే విధంగా చూడాలని ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము ఇట్టి కార్యక్రమంలో రైతులు గౌని శ్రీనివాస్ జిల్లా రైతు సంఘం నాయకులు కృష్ణారెడ్డి ఎక్స్ సర్పంచ్ పి. రఘువీర్ కే. వెంకట్ రాములు వెంకటయ్య ఆశప్ప ధన్వాడ తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.



# శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతవరణం లో బక్రీద్ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం శాంతి (పీస్) కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ట్రై సిటి పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, ప్రభుత్వ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో ముందుగా వివిధ మత పెద్దలు మాట్లాడుతూ వరంగల్ నగరంలో అన్ని మతాల వారు ఐక్య మత్యంతో ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుంటామని, పండుగల సందర్భంగా ఎలాంటి సమస్యలు రాకుండా పోలీసులకు పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యచరణ ప్రణాళికను పోలీస్ అధికారులతో చర్చిండం జరిగిందని ప్రతి ఏడాది జరిగినట్టే ఈ ఏడాది కూడా ప్రశాంతంగా బక్రీద్ జరుగుకుందాం. కాని ప్రధానం ప్రజలు సామాజిక మాద్యమాల్లో వచ్చే వదంతులను నమ్మద్దొని, ఇలాంటి వదంతులు మీ దృష్టికి వస్తే పోలీసులను సంప్రదించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో ఎవరైన సోషల్ మీడియా వదంతులు ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని ఎవరైన చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడతున్నట్లుగా సమాచారం వుంటే పోలీసులకు తెలియజేయండి వారిపై చర్యలు తీసుకుంటామని, గతంలో ప్రజల నుండి పిర్యాదుల అధారంగా ఏడాది అలాంటి సమస్యలు రాకుండా ముందస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ మట్లాడూతు పండుగ వేళ జంతు వ్యర్థాలను తరలించేందుకు ఉదయం నుంచే ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ వాహనాలను వినియోగించడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు,నందిరాం నాయక్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ హజ్ కమీటీ చైర్మెన్ ఖుస్రూపాషా, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మతో పాటు, పశు సంవర్థక శాఖ జాయింట్ డైరక్టర్, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గోన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
6 జూన్ 2025



# సుజాత విద్యానికేతన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** 66 వ డివిజన్ కేంద్రంలో ని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ 1973 వ సంవత్సరం నుండి ఐక్యరాజ్య సమితి వాళ్లు ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ని ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినారు ప్రకృతి ప్రసాదితమైనటువంటి వనరులను మానవుడు విచ్చల విడిగా వినియోగిస్తూ ప్రకృతి విధ్వంసం చేస్తున్న సందర్భంగా మానవ జీవనం మనుగడే కాకుండా భూమిపై ఉండే సకల ప్రాణులకు ముప్పు ఏర్పడి జీవ వైవిధ్యము దెబ్బతిని ప్రమాదకర పరిస్థితిలో జీవించడం జరుగుతున్నది ముఖ్యంగా విచ్చల విడిగా ప్లాస్టిక్ వినియోగం వలన ప్రతి సంవత్సరము 24% మరణాలు సంభవిస్తున్నాయి దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరము నిత్య జీవితంలో ప్లాస్టిక్ ను వినియోగించరాదు అనే నినాదంతో పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించడం జరిగినది మన పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు మొక్కలు నాటడం నీటి సంరక్షణ ఇంధన వినియోగము చెరువుల సంరక్షణకు మట్టి వినాయక విగ్రహముల తయారీ ఉచిత పంపిణీ నిర్వహించడం జరుగుతూ అనేక జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులను పొందడం జరిగినది ఈ సంవత్సరము ప్లాస్టిక్ వినియోగాన్ని పెళ్లిళ్లు శుభ కార్యములలో వినియోగించకుండా ఉండడం కోసం మన పాఠశాలలో స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసి చెన్నూరి రూపేష్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రము ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుటకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక లక్ష రూపాయల నిధులను కేటాయిస్తూ స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగినది. ఇది ఎంతో స్ఫూర్తి దాయకమైనటువంటి నిర్ణయం మన కార్యక్రమానికి ప్రోత్సాహకరంగా ఉన్నది మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుటకు స్టీల్ బ్యాంకులను గ్రామ పంచాయతీ స్థాయిలో ఏర్పాటు చేయాలని చేస్తుందని ఆశిస్తూ ఇకముందు కూడా ప్లాస్టిక్ నిషేధానికి తద్వారా పర్యావరణ పరిరక్షణకు మన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కృషి చేస్తామని తెలిపినారు పాఠశాల ఆవరణలో విద్యార్థులచే మొక్కలను నాటించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ. వెంకట్ పి. వెంకటేశ్వర్లు వి. అచ్యుత్ రెడ్డి ఈ. ప్రవీణ్ సిహెచ్. సంధ్య వై. అరుణ జి. సంధ్య సరిత సిహెచ్. సుచిత్ర కే. లావణ్య జీ. దేవిక భవాని సుధారాణి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# కోడెల కోసం ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి.!

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలోని కోడెలను పొందుట కోసం రైతులు, ప్రజలు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in నమోదు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి

- స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి..
- సేల్స్, స్టాక్ రిజిస్టర్ లలో తేడా
- శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ
- నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ :( కోక్కుల వంశీ ) :** జిల్లాలో ఎరువులు ,విత్తనాలు నిబంధనలు ప్రకారం విక్రయించాలని సంబంధిత అధికారులను, విక్రయదారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణంలోని హనుమాన్ ఎంటర్ప్రైజెస్ విత్తనాలు, శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు & విత్తనాలు విక్రయ దుకాణాలను , గోదాములను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పట్టణంలోనే దుకాణాల్లో విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు దుకాణం లోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా రిజిస్టర్ల ప్రకారం గోదాములో ఎరువులు లేనట్లు గమనించి సదరు దుకాణంలో అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించని యెడల ఈ షాపును సీజ్ చేయవలసిందిగా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని , కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడేలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- షెడ్ల నిర్మాణ పనులు, కోడెల ఆరోగ్య పరిస్థితి పరిశీలన..
- గోశాలలో పనిచేయుటకు వర్కర్ల నియామకానికి చర్యలు..
- గోశాల పరిసరాలు స్వయంగా తిరిగి పరిశీలించిన కలెక్టర్..
- కోడెలకు అందిస్తున్న దాణా, పచ్చిగడ్డి పరిలీలన..
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలోనీ కోడెలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాటికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. తిప్పాపూర్ లోని గోశాలను గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల ఆవరణలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు అదనముగా వర్కర్లను నియమించుటకు ఉద్యోగ ప్రకటన జారీ చేశామని,కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని,పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయించాలని పేర్కొన్నారు.కోడెలకు అందిస్తున్న వైద్య చికిత్స వివరాలను వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాలలో నిర్వహిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను స్వయంగా తిరిగి పరిశీలించి గోశాల ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రం ఉంచాలని, కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి, తాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పశు వైద్యులు, విశ్వహిందు పరిషత్ సభ్యులు రాధాకిషన్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా చేసిన స్థలంపై తాసిల్దార్ కు వినతి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 5 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలం ను కబ్జా చేశారంటూ గ్రామ యువకులు గురువారం నాడు ధన్వాడ మండల తాసిల్దార్ సింధుజకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి ప్రభుత్వ స్థలంను కబ్జా చేస్తున్నారని దాదాపు 16 సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ధన్వాడ యువకమండలి కమిటీ ఆరోపించారు. కబ్జా చేసిన 8 గంటల భూమిని ప్రభుత్వానికి దక్కేలా చూడాలని కమిటీ సభ్యులు మండల తాసిల్దార్ ను కోరారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని ఎం.జీ.ఎం. హాస్పిటల్ (పీ.పి.యూనిట్) డాక్టర్ యశస్విని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంజీఎం ఆవరణలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప నియమాలను పాటించాలని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్లో ఎం.జి.ఎం. హాస్పిటల్ కూడలి లో పూల మొక్కలును నాటారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్.ఎం. యశస్విని మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో జల కాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ నిషేధం పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నర్మద, నర్సింగ్ ఆఫీసర్ ఆర్. భాగ్యలక్ష్మి, ఏ.ఎన్.ఎం. కోమల, ఆశ కార్యకర్తలు సంధ్య , అనిత, మరియా, నాగమణి, గౌస్య, నాజియా, రాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** 66 వ డివిజన్ హసన్ పర్తిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గరిగె రాజు జన్మదిన వేడుకలు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ యువ నాయకుడు గరిగె రాజుకు మంచి భవిష్యత్ ఉందని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరిగె శ్రీనివాస్, రాజ్ కుమార్, రమేష్, వీసం సురేందర్ రెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్, పెద్దమ్మ నరసింహా రాములు, సురేష్, కనపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి క్రీడ సాఫ్ట్ బాల్ ఉచిత శిక్షణ శిబిరం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మే 1 నుండి జూన్ 5 వరకు స్పోర్ట్ అథారిటీ తెలంగాణ జగిత్యల వారు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ జరిగిన మల్లన్నపే హైస్కూల్ మైదానంలో సాఫ్ట్ బాల్ క్రీడలో భాగంగా 38 మంది క్రీడ కారులు పాల్గొనడం జరిగింది దీనికి శిక్షకుడు గా కండ్లె శ్రీకాంత్ వ్యవహరించారు దాదాపుగా 7 సంవత్సరాల నుండి పిల్లలకు ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు ప్రస్తుతం ప్రజ్ఞా గ్లోబల్ స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.